18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 29 అక్టోబర్ 2024 | పేజీలు 14

## సమస్యల పరిష్కారానికి గట్టి వ్యవస్థ ఏర్పాటు చేస్తాం

క్షేత్రస్థాయిలో అర్జీలకు సరైన పరిష్కారం చూపించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు

ఆయా శాఖల పరిధిలో రోజుకొక కోర్టు కేసును పరిష్కరించాలి

నవంబర్ 1వ తేదీన ఉదయం 6 గంటలకే పెన్షన్ల పంపిణీ మొదలుకావాలి

పెన్షన్ల పంపిణీలో రాష్ట్ర స్థాయిలో జిల్లా టాప్ -3 లో నిలవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని సోమవారం టిటిడి కళ్యాణ మండపంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం, కోర్టు కేసులు, పెన్షన్ల పంపిణీ, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో ఎక్కడికి వెళ్లినా తనకు ప్రజలు అర్జీలను ఇస్తున్నారని, వాటిని పరిష్కరించాలన్నారు. అర్జీలను విశ్లేషించగా, 2 అర్జీలు రకాల ఉన్నాయన్నారు. అందులో ఒకటి భూమి, రెవెన్యూ, సివిల్ సప్లయిస్, సర్వే శాఖల పరిధిలో

మిగతా 02 ▸▸




## ఐటిఐ డొంక కదిలింది..

అక్రమ వసూళ్లలో పోటీపడుతున్న అధ్యాపకులు...

అన్నీ తెలిసినా వెనకేసుకొస్తున్న ప్రిన్సిపాల్...

హాజరు శాతం.. ప్రాక్టికల్స్.. బూచి చూపుతూ బెదిరింపులు..

విద్యార్థులను అమ్మనా బూతులు తిట్టిన ఈశ్వరయ్య పై చర్యలు నిల్...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:**

పదవ తరగతి పూర్తయిన తర్వాత ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థిక స్తోమత లేని ఎందరో విద్యార్థులు ఐటిఐ లో చేరుతున్నారు. ఐటిఐ సర్టిఫికెట్ ఉండడం ద్వారా వివిధ స్కిల్స్ విభాగంలో ఉపాధి అవకాశాలను పొందాలని ఎన్నో ఆశలతో ఇక్కడికి వచ్చే విద్యార్థులకు చుక్కలు చూపుతున్నారు కొందరు అధ్యాపకులు. హాజరు శాతం, ప్రాక్టికల్స్ బూచి చూపుతూ... అక్రమ వసూళ్లలో పోటీపడుతున్నారు అధ్యాపకులు.

ఆర్థిక స్తోమత సరిగ్గా లేక ఐటిఐ పూర్తి చేసి త్వరగా ఉపాధి అవకాశాలు పొందాలనుకున్న విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆశ చూపి అక్రమ వసూళ్లకు పాల్పడిన ఆ ఐటిఐ ముఖ్య ఉద్యోగి వ్యవహారంపై దగాపడ్డ విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు కుచ్చుటోపి పెట్టిన ఆ ఉద్యోగి వ్యవహారం ఆధారాలతో మరో కథనంలో..

విద్యార్థులను అమ్మనా బూతులు తిట్టిన ఈశ్వరయ్య పై చర్యలు నిల్.. అన్నీ తెలిసినా వెనకేసుకొస్తున్న ప్రిన్సిపాల్..

అసలు ఐటిఐ లో ఏం జరుగుతోంది. అధ్యాపకుల వ్యవహార శైలి తీవ్ర ఆక్షేపనీయంగా ఉంది. విద్యార్థులను అమ్మనా బూతులు తిట్టినా.. పక్క కాల్ రికార్డ్స్ ఉన్నా ప్రిన్సిపాల్ చర్యలు తీసుకోవడం లేదు.

తిలా పాపం తల పిడికెడు అన్న చందంగా వ్యవహారం సాగుతోందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రిన్సిపల్ ఉదాసీనత వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. హద్దు మీరి ప్రవర్తిస్తున్న అధ్యాపకులను కట్టడి చేయలేని ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ విద్యార్థులు ఆగ్రహ గళం వినిపిస్తున్నారు. ప్రిన్సిపాల్ ప్రోద్బలంతోనే ఐటిఐ కళాశా లలో అక్రమ వసూళ్ల పర్వం సాగుతోందని వస్తున్న ఆరోపణలకు సమాధానాలు కరువుతున్నాయి. అధ్యాపకుల అక్రమ వసూలు.. విద్యార్థుల కు బెదిరింపులు.. అమ్మ నా బూతులు తిడుతున్న వ్యవహారంపై చర్యలు తీసుకొ నేది ఎవరు..

**జిల్లా కలెక్టర్ స్పందించేరా..?**



## మున్సిపల్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లు, డిష్ ఆపరేటర్ల సమావేశం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆటో డ్రైవర్లకు, డిష్ ఆపరేటర్ల కు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ చేయాలన్నారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే మీ కుటుంబాలు,మీ జీవితాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. అదే విధంగా ఆటో వాహనాలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకూడదు అన్నారు. ఉన్న ఆటో పార్కింగ్ ప్రాంతాలు ఎటువంటి అపరిశుభ్రతగా ఉండకూడదని

మిగతా 02 ▸▸



08

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజా సమస్యలను పరిష్కరించడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అన్నారు.

## ర్యాగింగ్ చేస్తే జీవితం నాశనం

యువత డ్రగ్స్ బారిన పడొద్దు

మెడికల్ కళాశాలలో ర్యాగింగ్, డ్రగ్స్ నివారణ, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం

ముఖ్య అతిథులుగా విచ్చేసిన అనంత జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్




జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

మెడికల్ కళాశాల లోని సుశ్రుత హాలులో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో మెడికోలకు ర్యాగింగ్, డ్రగ్స్ నివారణ, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంత జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్, అనంతపురం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పి జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్, జిల్లా ఎస్పీ జగదీష్ లు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే అందమైన విద్యార్థి జీవితం నాశనం అవుతుందని, జీవితంలో ఏ కళాశాలలో కూడా మీకు ప్రవేశం ఉండదని, జైలు జీవితం కూడా అనుభవించవలసి వస్తుందని అన్నారు.

మిగతా 2లో

## మహా ఘనుడు సత్యనారాయణుడు..

బ్యాంక్ అధికారులతో మిలాఖతై 68 మంది విద్యార్థుల ఖాతా నుండి డబ్బు డ్రా..

ఎన్‌సిసి విద్యార్థుల డబ్బు మెక్కేసి.. తాను ఉత్తముడని సెల్ఫ్ సర్టిఫికెట్...

కొనకొండ్ల హై స్కూల్ పిడి పై చర్యలు శూన్యం..

తెలివి మీరిన ఆ వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ మహా ఘనుడు అంటూ అతన్ని బాగా తెలిసిన వారు అంటున్నారు. అసలు విషయానికి వస్తే..

**వజ్రకరూరు, మేజర్ న్యూస్**

వజ్రకరూరు మండలం కొనకొండ్ల ఉన్నత పాఠశాలలో పిఈటి గా పనిచేస్తున్న సత్యనారా యణ 2023-24 విద్యా సంవత్సరానికి సంబం ధించి 68 మంది ఎన్‌సిసి విద్యార్థులకు ప్రభుత్వం రూ.3,800 చొప్పున జమ చేసింది. విద్యార్థుల తల్లిదండ్రుల అనుమతి లేకుండా ఆ డబ్బులను బ్యాంక్ అధికారులతో మిలాఖతై డబ్బులను డ్రా చేసినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అప్పటి పాఠశాల హెచ్ఎం, తల్లిదండ్రుల కమిటీ అనుమతి లేకుండా వాడుకున్నాడు. ఇదే అంశంపై గతంలో విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన బాట పట్టారు.

మిగతా 03 ▸▸

## మున్సిపల్ కార్మికుల నిరసన



గుత్తి, మేజర్ న్యూస్ : మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారిం చాల ని మున్సిపల్ ఉద్యోగుల కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు రామకృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికులకు అవసరమైన పనిముట్లను ఇవ్వాలని, పారిశుద్ధ కార్మికుల సంఖ్య పెంచాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి సుంకన్నన్, కోశాధికారి బాల రంగన్న మరియు ఈశ్వరయ్య రాజశేఖర్, రత్నాలు, రామాంజనేయులు, శ్రీనివాసులు నాగేంద్ర, వినయ్, ఇంజనీరింగ్ ఉద్యోగ కార్మిక సంఘ అధ్యక్షులు రాజ, మురళి,ఆది, నరసింహ, రవి, నక్క శేఖర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన డ్వామా పిడి



గుత్తి, మేజర్ న్యూస్ : మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం క్రింద చేపట్టిన పలు అభివృద్ధి పనులను డ్వామా పిడి సలీంబాషా సోమవారం పరిశీలించారు. మండలంలోని కొజ్జేపల్లి గ్రామంలో ఉపాధి హామి పథకం రూ.21.30 లక్షల నిధులతో సిమెంటు రోడ్డుతో పాటు రూ.6.90 లక్షల వ్యయం తో నిర్మాణాన్ని చేపట్టిన పనులను అయన పరిశీలించారు. పనుల విషయం లో నిర్లక్ష్యం చేయకుండా నాణ్యతను పాటించాలని అయన అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి విజయకుమార్. యంపిడిఓ ప్రభాకర్, ఏపిఓ మద్దిలేటి, ఈసి ఈశ్వర్ రెడ్డి, టిఏ రత్నాలు, సర్పంచ్ లింగమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ లక్షణ్ రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గట్టి వ్యవస్థ ఏర్పాటు చేస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, సమస్యలను పరిష్కరించి ఎక్సెల్ షీట్ లో అప్డేట్ ఇవ్వాలన్నారు. తహసిల్దార్ లు వారి దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందుకోసం ఒక గట్టి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) టీమ్ మరింత పెంచుతామని, ఫాలోఅప్ షీట్స్ కి డిప్యూటీ తహసిల్దార్ ఇన్చార్జిగా ఉంటారని, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయాల నుంచి ఒక్కొక్కరు ఇన్చార్జిగా ఉంటారన్నారు. కలెక్టరేట్లో ఒక టీం ఉండి ప్రతి ఒక్క అర్జీని ఫాలోఅప్ చేస్తారని, ప్రతి ఫాలోఅప్ పిటిషన్ పై రెఫరెన్స్ నెంబర్ రాయడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఒక్కొక్క అర్జీని ర్యాపర్ గా పెట్టుకొని, అధికారులు ఇచ్చిన జవాబు ఏంటి అనేదానిపై ఒక ఫైల్ లాగా మెయింటైన్ చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల ఫాలోఅప్ చేయడంతో పాటు ఎలాంటి జవాబు ఇచ్చారనే దానిపై కూడా డిప్యూటీ తహసిల్దార్ ఫాలోఅప్ చేస్తారన్నారు. ప్రతి ఒక్క సర్వే నంబర్ కి ఒక ఈ ఫైల్ ఉండాలన్నారు. ప్రతి సర్వే నెంబర్ పై డాక్యుమెంటేషన్ పెట్టాలని, ఇది చాలా సీరియస్ గా చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకి సంబంధించి ప్రత్యేకంగా ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని, ఆ ఫోన్ నెంబర్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. , రాబోయే రోజుల్లో అర్జీదారుల్లో సంతృప్తి రాకపోతే సంతృప్తికర సమాధానాన్ని ఇవ్వలేని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, వీఆర్వోలు, వ్యవసాయ శాఖ, డిఆర్డిఏ, పిడి, ఆర్ఎంబి, డిపిఓ, డిఎంహెచ్వో, తదితరులు పాల్గొన్నారు..

## జేఎన్టీయూఏ వీసీ ఆచార్య సుదర్శన్ రావును కలిసిన ఐసిఐసిఐ బ్యాంక్ ఫైనాన్స్ ప్రతినిధులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో సోమవారం సాయంత్రం ఐసిఐసిఐ బ్యాంకు ఫైనాన్స్ వారు ఉపకులపతి తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. ఈ సమర్థ అనేది అన్ని యూనివర్సిటీలలోను, కళాశాలలోను అనేక సంస్థలలో అమలు పరచడం చాలా భాగుంటుందని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థల (హెచ్ఈఐ లు) కోసం అనుకూలీకరించబడినదని, సమర్థ్ అనేది భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న డిజిటల్ క్యాంపస్గా మారుతున్న ఉన్నత విద్యా సంస్థల పరివర్తనలో ఉత్ప్రేరకంగా ఉంటుందన్నారు. సమర్థ్ అనేది సుపరిపాలన యొక్క డిజిటల్ ఫ్రేమ్వర్క్ని అమలు చేయడానికి విశ్వవిద్యాలయాలు, హెచ్ఈఐల కోసం ఉద్దేశించిన ఒక ఉద్దేశ్యపూర్వక వేదిక అని తెలిపారు. ఈ సమర్థ అనేది 2019లో నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ త్రూ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఎన్ఎంఈఐసిటి –II (ఇప్పుడు ఎన్ఎంఈఐసిటి–III) కింద ప్రారంభించబడిన విద్యా మంత్రిత్వ శాఖ ఒక చొరవతో విశ్వవిద్యాలయాలు మరియు ఉన్నత విద్యా సంస్థలను ప్రారంభించే లక్ష్యంతో విద్యార్థులు, సిబ్బంది మరియు ఇతర వాటాదారుల కోసం సేవల ప్రణాళిక, నిర్వహణ, డెలివరీ మరియు పర్యవేక్షణ కోసం డిజిటల్ ప్రాజెక్ట్ కింద, హెచ్ఈఐ లు పూర్తిగా నిర్వహించబడే, క్లౌడ్ ఆధారిత, సమగ్ర ఈ ఆర్పితో అందించబడతాయని, 2019 నుండి సమర్థ్ కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఎన్ఐటిలు, I ట్రిబుల్ ఐటీలు, ఐఐఎం, ఐఐఎస్ ఈ ఆర్, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇతర సంస్థలతో సహా పలు రకాల ఉన్నత విద్యా సంస్థలకు విస్తరించబడినదని, పాన్–ఇండియా ఉనికితో, సమర్థ్ విద్యార్థులకు, సంస్థల నిర్వాహకులకు ప్రపంచ స్థాయి ఇంకా ఏకరీతి అనుభవాన్ని అందిస్తూ భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న డిజిటల్ క్యాంపస్ల యొక్క దేశవ్యాప్త నెట్వర్క్ను నిర్మిస్తోందని తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంకు ఫైనాన్స్ వారు మాకు కూడా మీ యూనివర్సిటీ లో అవకాశం ఈ అవకాశం ఇవ్వాలని ఉపకులపతిని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య ఎ.పి. శివకుమార్, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య జి. ప్రశాంతి , ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య ఎన్. విశాలి, ఆచార్య ఈశ్వర్ రెడ్డి, ఆచార్య కిరణ్మయి, ఆచార్య ఫై. సుజాత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, పిఆర్వో డాక్టర్ .బి. ఓం ప్రకాష్, ఐసీఐసీఐ బ్యాంకు వారు జి. రమేష్ రెడ్డి బ్రాంచ్ మేనేజర్ , కే. రాజశేఖర్ ఆర్ హెచ్ ఎస్, శివ శంకర్ ఐ ఆర్ ఆర్ ఎం, పినాకి మిశ్రా ప్రాజెక్ట్ డైరెక్టర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లు, డిష్ ఆపరేటర్ల సమావేశం

▸▸ మొదటి పేజీ తరువాయి

హెచ్చరించారు. మీరు నడిపే ఆటో వాహనాలు పరి శుభ్రంగా ఉంచుకొని ప్రతిరోజు శుభ్రం చేయాలన్నా రు. అలాగే ప్రయాణికుల పట్ల బాధ్యతగా నడుచుకోవాలి అన్నారు. అనంతరం వార్డువారిగా ఉన్న డిష్ ఆపరేటర్లతో మాట్లాడుతూ డిష్ ఆపరేటర్లు ఎప్పటికప్పుడు వస్తున్న కేబుల్ యొక్క ప్రసారాల సమస్యలను పరిష్కరిస్తూ నడుచుకోవాలన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా సేవలందించాలన్నారు. ప్రతి ఒక్కరు పట్టణంలో చేపడుతున్న అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ చేస్తే జీవితం నాశనం

▸▸ మొదటి పేజీ తరువాయి

డ్రగ్స్ మహమ్మారి జోలికి యువత పోకుండా, మంచి మానవ సంబంధాలను కలిగి ఉండాలని తెలిపారు. టూ వీలర్స్ నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, వేగం కంటే ప్రాణం మిన్న అని, వాహనాలు నడిపేటప్పుడు, మనకోసం మన కుటుంబం ఎదురు చూస్తూ ఉంటుందన్న విషయాన్ని విషయాన్ని ప్రతి విద్యార్థి ఆలోచించుకోవాలన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ మెడికల్ కళాశాల ర్యాగింగ్ రహిత కళాశాలగా ఉందని చెప్పడానికి గర్వపడుతున్నానని, దానికి యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటుచేసి, నిరంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరి చేసామని, ఫిర్యాదుల స్వీకరణ కోసం కూడా ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేసి నిఘా ఉంచామని, సీనియర్ విద్యార్థులలో కూడా సత్ప్రవర్తన కారణంగా మా కళాశాలలో ర్యాగింగ్, డ్రగ్స్ లాంటి వాటికి చోటు లేదని తెలిపారు. విద్యార్థులు నిబంధనలను అతిక్రమించి సంఘ విద్రోహ కార్యకలాపము లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆ తరువాత జిల్లా జడ్జ్ మరియు ఎస్పీకి బాయ్స్ మరియు గర్ల్స్ హాస్టల్ లను అందులో ర్యాగింగ్ నివారణ కోసం తీసుకున్న చర్యలను ప్రత్యక్షంగా తీసుకువెల్లి చూపించారు. ఈ సందర్భంగా జడ్జ్ మరియు ఎస్పీ కళాశాలలో తీసుకున్న ఏర్పాట్లకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ తెలుగు మధుసూదన్, ఫోరెన్సిక్ హెచ్ ఓ డి ఆచార్య డాక్టర్ శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ గాలేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ అడిక్షన్ పై అవగాహన సదస్సు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల లో సోమవారం డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి యాంటీ డ్రగ్స్ అడిక్షన్ ప్రోగ్రాం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ (మత్తు మందు) అలవాటు కాకూడదని, వీటి నుంచి ఎలా బయటపడాలి, ముఖ్యంగా 16–26 సంవత్సరముల మధ్య గల యువతీ, యువకులు డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కై డ్రగ్స్ దాని పర్యవసానాలు గురించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం డాక్టర్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ ఈ డ్రగ్స్ అనేద్ కుటుంబం పైన, సమాజం పైన, మానవతా విలువలు పైన ఎటువంటి ప్రభావం చూపుతుందో సుదీర్గంగా ఉపన్యశించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కళ్యాణి రాధా డాక్టర్ బి. ఓం ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆమిద్యాలలో చెత్త తొలగింపునకు చర్యలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు అపరిశుభ్రతను పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా పారిశుధ్య కార్మికుల చేత సోమవారం తొలగించారు. నిన్నటి రోజు నేటి దినపత్రిక సూర్య లో ఆమిద్యాలలో పారిశుద్ధ్యం అధ్వాన్నం పేరుతో వెలువడిన కథనానికి ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ స్పందించారు. పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాష ను గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పంచాయతీ కార్మికుల చేత తొలగించారు. చెత్తాచెదారం తో పాటు మురుగు కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ట్రాక్టర్ ద్వారా బయటి ప్రాంతాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ హరిత రాయబారులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం కరట్లపల్లి గ్రామానికి చెందిన మనుమల నరేష్ (30) శుక్రవారం రాత్రి 10గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో కట్టే తీరుకు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఇది గమనించిన తమ్ముడు ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఊరితో వేలాడుతున్న తన అన్నను కాపాడాలని గొంతుకు బిగించుకున్న తాడును తెంపి అనంతపురం జనరల్ హాస్పిటల్ కు తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. ఆత్మహత్యకు భార్యతో గొడవలు, భార్య యొక్క అనుచిత ప్రవర్తనలు అని బంధువులు తెలిపారు. మృతుడి తండ్రి గోవిందు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠకు రూ.5 వేలు విరాళం



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం కరిడిపల్లి గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కు సహకారం అందించాలని ఆ గ్రామంలోని వాల్మీకులు కోరగా స్పందించిన టీడీపీ నేత, అఖిల భారత యాదవ సంఘం నాయకుడు కుబేర యాదవ్ తన వంతుగా రూ.5000లు విరాళం అందించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల సర్వసభ్య సమావేశం మంగళవారం 11గంటలకు, స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు, మండల ఎంపీపీ సి పెద్దన్న అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. కావున మండల సర్వసభ్య సమావేశంనకు జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసి సభ్యులు, సర్పంచ్ లు, వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు మరియు పంచాయతి కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కావలెనని కోరడమైనది. మండల స్థాయి అధికారులు అందరూ మీమీ శాఖలకు సంబంధించిన తాజా ప్రగతి నివేదికలతో హాజరు కావలెనని ఎంపీడీవో లక్ష్మీనారాయణ కోరడమైనది.

## పలు సమస్యలపై కలెక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణము నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి గుంతకల్లు నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో తారు రోడ్డు, మట్టి రోడ్లు, బిటి రోడ్లు మొదలగునవి వేసి గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరామని తెలిపారు. అదేవిధంగా స్పందించిన కలెక్టర్ గుంతకల్లు నియోజకవర్గంని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారన్నారు. 2019లోనే ఆక్రమణకు గురైన స్థలాలను వెంటనే పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు పంచి పెట్టాలని సందర్భంగా తెలియజేశారు. ఒక్కొక్కరు డోని ముక్కల రోడ్ నందు 30, 40 పట్టాలు కబ్జా చేశారని వాటిని పరిశీలించాలని



కలెక్టర్‌క తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా బిఎస్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు, తలారి మస్తానప్ప, పెంచలపాడు వెంకటేష్, పత్తి హిమబిందు, తదితర టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహా ఘనుడు సత్యనారాయణుడు..

▸▸ మొదటి పేజీ తరువాయి

పిఈటి సత్యనారాయణను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అయితే... పిఈటి సత్యనారాయణ పిఈటి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కూడా కావడంతో తనకున్న పలుకుబడితో డీఈవో కార్యాలయంలో తనపై చర్యలు లేకుండా చక్రం తిప్పినట్లు తెలిసింది. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులకు ఉంటుంది. మరి నూతన డీఈవో ప్రసాద్ బాబు విద్యార్థుల డబ్బును బొకేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న పిఈటి సత్యనారాయణపై విచారణ చేసి చర్యలకు ఉపక్రమిస్తారా.. వేచి చూడాల్సిందే.

## బెల్ట్ షాప్ నిర్వాహకుడు పై కేసు నమోదు



అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం నాలుగవ పట్టణ ఇన్స్పెక్టర్ కి రాబడిన సమాచారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ అల్లా బకాష్, వారి సిబ్బందితో చంద్రబాబు నాయుడు కొట్టాలలో రైడ్ చేసి, తలారి హరీష్ అలియాస్ హరి అక్కులప్ప, చంద్రబాబు నాయుడు కొట్టాలు అను వ్యక్తి అక్రమంగా మద్యం బాటిల్లను విక్రయిస్తుండగా, అతనిని నుండి 25 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు. ఎవరైనా ఎక్కడైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న, అక్రమం గా మద్యం అమ్మకాలు చేస్తున్న, అనుమతి లేని ప్రాంతాలలో మద్యపాన సేవనం చేస్తున్న వారిపై దాడులు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కావున ఎవ్వరూ బెల్ట్ షాపులు నిర్వహించవద్దని సీఐ సాయినాథ్ హెచ్చరించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'స్మార్ట్ ఇండియాను నిర్మించడంలో యువత పాత్ర' కార్యక్రమం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియాను నిర్మించడంలో యువత పాత్ర అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్మార్ట్ ఇండియన్ నిర్మించడంలో యువత పాత్ర అనే కార్యక్రమం మీద విద్యార్థులకు టాటా సంస్థ వారి సూచనలు మేరకు ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు పరీక్షలు పెట్టడం జరిగినది. దాదాపుగా 60 మంది పిల్లలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు టాటా సంస్థ వారి ఆధ్వర్యంలో మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ సర్టిఫికెట్లు సాధించిన విద్యార్థులు ఈశ్వరి, మధు, తేజ, ఐశ్వర్య, రూప, ఉష మెడల్స్ అందుకున్న వారిలో ఉన్నారు. ఈ పరీక్షలను ఉపాధ్యాయులు నాగరాజు, ఇమామ్ సాబ్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### : ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని కాలనీలతోపాటు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికగా ఉరవకొండ సబ్ డివిజన్ మలేరియా నియంత్రణ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, ఉప తహశీల్దార్ భోగన్న గౌడ్, ఇతర అధికారులతో కలిసి ఎంపీడీవో రవి ప్రసాద్ కీటక జనిత వ్యాధుల నియంత్రణ పోస్టర్లను విడుదల చేశారు. మలేరియా నియంత్రణ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దోమల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. దోమల వ్యాప్తికి కారణమైన మురికి నీటి నిల్వలు లేకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు నియంత్రణకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ బజయ్య, పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య, మండల వ్యవసాయ అధికారి శుభకర్, మండల విద్యాశాఖ అధికారి హెచ్ ఈశ్వరప్ప, అంగన్వాడీ సూపర్వైజర్లు రబియా, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక నట్టల నివారణ కార్యక్రమంను ఆకస్మిక తనిఖీ చేసిన ఉపసంచాలకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉరవకొండ డివిజన్ ఉపసంచాలకులు, పశుసంవర్ధక శాఖ జి .వెంకటేష్ బెలుగుప్ప మండలంలో జరుగుతున్నటువంటి గొర్రెలలో మేకల్లో ఉచిత సామూహిక నట్టల నివారణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వెంకటేశులు, కంచప్ప అనే వారివి సుమారు 700 గొర్రెలు గల మందను సందర్శించి నట్ట నివారణ మందులు తాగించారా, లేదా, ఎంత డోసు తాగించారు అనే వివరాలను అడిగి ఆరా తీశారు. నట్టల మందు తాపకముందు మరియు మందు తాపిన 10 రోజుల తర్వాత కచ్చితంగా పేడ పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా మందుల యొక్క నాణ్యత గుర్తించవచ్చునని కనుక ప్రతి గొర్రెల కాపరి ఈ విధానాన్ని అలవర్చుకోవాలని రైతులకు సూచించారు. మందలో కాలి పుండు వ్యాధులు ఉన్నాయని వీటికి సంబంధించినటువంటి మందులను మీకు అందిస్తామని గొర్రెలు కాపర్లకి తెలియజేశారు. ప్రతి ఊర్లో మరియు ప్రతి మంద యొక్క వివరాలు రిజిస్టర్లో ఏఏ మందులు, ఎంత డోసులు వాడారు అన్న విషయాన్ని రిజిస్టర్ లో రాయాలని పశు వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ప్రతి గొర్రెల మందకు నట్టల మందు తాగించాలని పశువైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జి. వెంకటేష్ బెలుగుప్ప రైతు సేవా కేంద్రం 2, రైతు సేవా కేంద్రం హనిమిరెడ్డిపల్లి, పశు వైద్యశాల గంగవరం గ్రామాలలో పర్యటించి కార్యాలయలోని రికార్డులను తనిఖీ చేశారు, పశు సంవర్ధక సహాయకులు మరియు పశు వైద్య సిబ్బంది ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ పశు వైద్య సిబ్బంది ఏర్రిస్వామి, అశోక్ అనిల్ పాల్గొన్నారు.

## కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమిటీ మెంబర్ల సమావేశం



హాజరైన కమిటీ మెంబర్లు

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమిటీ మెంబర్ల సమావేశం సోమవారం డాక్టర్లు లక్ష్మీనారాయణ, కృష్ణ సౌమ్య రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపీటీసీ రామాంజనేయులు, సర్పంచ్ లలితమ్మ, ఎంపీడీవో కుల్లాయి స్వామి, డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆరోగ్య కేంద్రంలోని అభివృద్ధి చేయాల్సి ఉన్నా పనులను, ఆసుపత్రి సమస్యలను, తదితర విషయాల గురించి చర్చించారు. అలాగే ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉండటం వల్ల, విష సర్పాలు ఎక్కువగా తిరుగుతున్నాయని వెంటనే వాటిని తొలగించాలని నిర్ణయించారు.

## గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా ఈ భ్రమరాంబికా దేవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఈ. భ్రమరాంబికా దేవి సూచించారు. డాక్టర్ బ్రమరాంబికా దేవి మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది విధిగా విధులకు హాజరు కావాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారికి ప్రభుత్వ వైద్య సేవల పట్ల నమ్మకం కలిగించాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన నూతన భవనంలోకి చేరేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసిస్ట్ మంగమ్మ, ఎల్.టి రాణి, స్టాప్ నర్సులు, సిహెచ్ఓ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై విడపనకల్లు కు వెళ్లిన పంచాయతీ కార్యదర్శి వెంకటేశులను, ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన బెలుగుప్ప గ్రామ పంచాయతీ కార్యదర్శి శివరంజని మరియు పారిశుద్ధ కార్మికులు పంచాయతీ కార్యదర్శి కి పూలమాలవేసి శాలువాతో సన్మానించారు.

## ప్రజా సమస్య పరిష్కార వేదికకు 7 అర్జీలు

### అర్జీలు స్వీకరించిన డిప్యూటీ తహసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్

### - గ్రీవెన్స్ కు అధికారుల గైర్హాజరు - ఖాళీగా దర్శనమిస్తున్న చైర్లు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదిక లో డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ అర్జీలను స్వీకరించారు. కడదరగుంట గ్రామానికి చెందిన రైతు తన పొలము ఆన్లైన్లో నుంచి తీసి వేశారని, ఆన్లైన్‌లో ఎక్కించాలని కోరారు. కరుట్లపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుతున్న జె దివ్య తనకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ కావాలని కోరారు. మరుట్ల గ్రామా నికి చెందిన కొంతమంది రైతులు మేము సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కూడేరు 535 సర్వే నెంబర్లు గల భూమిలో మేము సాగులో ఉన్నాము, పట్టాలు కావాలని సిపిఎం నాయకులు అర్జీలు ఇచ్చారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో డిప్యూటీ తహసిల్దార్ తప్ప ఏ అధికారులు కనిపించలేదు.



## మానవతా విలువలు, ఒత్తిడి నియంత్రణపై వర్క్‌షాప్..

### జేఎన్‌టీయుఏ ఆంగ్ల ఆచార్యులు కేబీ చిత్రకి సత్కారం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రుద్రంపేట రోడ్డులోని పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్) నందు "మానవతా విలువలు, ఒత్తిడి నియంత్రణ" అను అంశం పైన మూడు రోజుల వర్క్ షాప్ ప్రారంభం అయింది. ఇందులో భాగంగా మొదటి రోజున కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కె.బి చిత్ర, ఆంగ్ల ఆచార్యులు, జేఎన్టీయూ అనంతపురం చే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులు పెద్దలను ఎలా గౌరవించాలి, ఇతరుల పట్ల ఎలాంటి మెలుకువలతో మెలగాలని వివరిస్తూ, ఒక సంపూర్ణమైన జీవితానికి కావలసిన మానవతా విలువలను ఉదాహరణలతో వివరించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. అనంతరం కళాశాల మేనేజ్మెంట్ రిప్రజెంటేటివ్ కె.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విలువల పరంపరలో వచ్చిన మార్పులను పాత తరానికి మరియు నేటి తరానికి అనుసంధానిస్తూ విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. తర్వాత కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ విద్యార్థి దశలో తల్లి తండ్రి పట్ల అవలంబించాల్సిన విలువలను, గురువులకు ఇవ్వాల్సిన విలువలను వాటిని సాంకేతికతతో ఎలా పాటించాలో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కె.బి చిత్ర మాట్లాడుతూ.. మానవతా విలువలు యొక్క ప్రాముఖ్యతను, వాటిని విద్యార్థి దశలో పాటిస్తూ నేటి సమాజంలోని ఒడిదుడుకులను ఎలా అధిగమించాలి.. విద్యార్థి దశలో ఎదురయ్యే ఒత్తిడిని జయించి ఎలా ముందుకెళ్లాలో చక్కటి ఉదాహరణలతో వివరిస్తూ విద్యార్థులకు చక్కటి కార్యాచరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్, హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతులు డాక్టర్ టి. లక్ష్మీనరసప్ప, డాక్టర్ కె. కిరణ్ కుమార్ రావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





### ప్రజలకు భద్రత కల్పించడం, రక్షించడంతో పాటు

## ప్రాణాలను నిలబెట్టడం మా కర్తవ్యం

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో రక్తదానం చేసిన పలువురు పోలీసు అధికారులు, విద్యార్థులు**

**జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో రక్తదాన శిబిరం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజలకు భద్రత కల్పించడం, రక్షించడంతో పాటు ప్రాణాలను నిలబెట్టడం మా కర్తవ్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో పలువురు పోలీసు అధికారులు రక్తదానం చేశారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాళ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు రక్తదాన శిబిరం నిర్వహిం చామన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు, వారి సేవలను గుర్తు చేసుకుం టూ ప్రతీ ఏటా అక్టోబర్ అక్టోబర్ 21 నుండీ 31 వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవారు చేపట్టామన్నారు. ఇప్పటికే పోలీసుల దైనందిన సేవలలో భాగంగా వినియోగించే ఆయుధాలు, పరికరాలను ప్రదర్శనలో ఉంచి విద్యార్థులకు అవగాహన చేశామన్నారు. రక్తదాన కార్యక్ర మాలు, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించామన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమేనని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఆపరేషన్ల సమయంలో రక్తం పాత్ర కీలకం అవుతుందన్నారు. అలాంటి ఆపద సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటం అదృష్టంగా భావించాలన్నారు. ఈనేపథ్యంలో రక్తదానం చేయడంపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 162 మంది రక్తదానం చేశారు. వీరిలో సి.ఐలు ధరణి కిశోర్, క్రాంతి కుమార్, శ్రీకాంత్, కనుమూరి సాయినాథ్, రఘు ప్రసాద్ , ఆర్ఐ రెడ్డెప్ప లు రక్తదానం చేశారు. అంతేకాకుండా. సివిల్, ఏ.ఆర్, స్పెషల్ పార్టీ మరియు హెూంగార్డులు మరియు వివిధ కళాశాలల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణ మూర్తి, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్, జిల్లా సర్వజన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిశోర్, డాక్టర్ రామస్వామి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్, శాంతిలాల్, శేఖర్, రఘుప్రసాద్, హరినాథ్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, ఎస్సైలు వెంకట కృష్ణ, శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, రమేష్ నాయక్, ముస్తఫా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, ఆనంద్, వివిధ కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు, హెూంగార్డుల కుటుంబాలకు రూ. 2.30 లక్షలు అందజేత**

గడచిన ఏడాది కాలంలో.. విధి నిర్వహణలో మృతి చెందిన 11 మంది పోలీసులు, హెూంగార్డుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ. 2.30 లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు. వీరిలో 08 మంది పోలీసు కుటుంబాలు.. ముగ్గురు హెూంగార్డుల కుటుంబ సభ్యులు ఉన్నారు.









### బాలయ్య మొదటి సారి గెలుపు కోసం

## కృషి చేసిన శేఖర్..?

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** హిందూపురం అంటే నందమూరి పురం గా పేరుగాంచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రతినిత్యం వహించిన గడ్డపై నందమూరి ఫ్యామిలీకి ఎదురులేకుండా పోతుంది ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండుసార్ల కంటే మూడోసారి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా బాలయ్యకు స్థానిక ప్రజానీకం అధికారాన్ని పట్టం కట్టారు అయితే 2014 మొదటిసారి అన్నగారి ఇలాకపై గెలుపు కోసం కృషిచేసిన నందమూరి ఫ్యామిలీకి అత్యంత సన్నితంగా ఉండే చిత్తూరు జిల్లాకు చెందిన కనుమూరి చంద్రశేఖర్ సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న ఆరు నెలలు ముందుగానే హిందూపూరం నియోజకవర్గంలో పర్యటించి టిడిపి నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ మొదటిసారి సినీ నటుడు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సినిమా లెజెండ్ వంద రోజులు పూర్తి శుభ సందర్భంగా హిందూపురంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అక్కడే మొదలైన హిందూపురం అన్నగారి ఇలాకలో తన రాజకీయ ప్రస్తావనం తారక రాముడు ఆశయ సాధన కోసం హిందూపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపించా లని ముఖ్య ఉద్దేశంతో శక్తి వంచన లేకుండా నంద మూరి ఫ్యామిలీ అభిమాని కనుమూరి చంద్రశేఖర్ కృషి చేశాడని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా 2019 ఎన్నిక ల్లో రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ గాలి వీచిన అనంతపురం జిల్లాలో హిందూపూరం నియోజకవర్గంలో బాలయ్యకు ఎదురులేకుండా పోయింది. వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న తర్వాత హిందూపురం నియోజ కవర్గంలో అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు ఇది టిడిపి నందమూరి ఇలాక అనే వివక్షత చూపినట్లుగా ఇక్కడ ప్రత్యక్షంగా కనిపిస్తుంది. అయితే ప్రస్తుతం 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రభంజనం సృష్టించి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అటు దేశంలో బాలయ్యకు మరింత క్రేజ్ పెంచింది. అయితే ఇటీవల చంద్రబాబుతో బాలయ్య అన్ స్టాపబుల్ షో లో హిందూపురం నియోజకవర్గాన్ని, ప్రజలను గుర్తు చేసుకోవడం హిందూపురం ప్రాంత ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయితే ఇటీవల ఎమ్మెల్యే బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ హిందూపూర్ ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా చేస్తానని చెప్పడంతో ఈ ప్రాంత ప్రజలు మరింత బాలయ్య పై అభిమానాన్ని పెంచుకున్నారు. బాలయ్య హిందూపురం నియోజకవర్గం లో పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలనే గట్టి సంకల్పంతో ఉన్నారని తెలుస్తోంది. బాలయ్య సంకల్పాన్ని నెరవేర్చాలంటే మంచి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చాలా అవసరం అందువల్లనే మొదటసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే హిందూపురం నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం నుంచి తెప్పించి అభివృద్ధి బాటలో నడిపించిన అప్పటి కోఆర్డినేటర్ కనుమూరు చంద్రశేఖర్ అని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మరిన్ని కోట్లాది రూపాయలు అటు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి జిల్లా కేంద్రంలో అన్ని సదుపాయాలకు సంబంధించిన భవనాలు ,ప్రజా అవసరాల కోసం మరిన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధికి నివేదికలు పంపించి తెప్పించే సత్తా సామర్థ్యం ఉన్న కోఆర్డినేటర్ చంద్రశేఖర్ అని టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు చర్చించుకున్నట్లు తెలుస్తుంది.

**పల్లె పల్లెకు వెళ్లి బాలయ్య తరపున సంక్షేమ కార్యక్రమాలలో, ప్రజా సమస్యల పరిష్కారాలలో పాల్గొన్న శేఖర్**



**ఇటీవల ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి తిరుపతి పర్యటనలో కనుమూరి చంద్రశేఖర్‌తో చర్చించిన ట్లు బాలయ్య అభిమానులు చెపుతున్నారు. ఇదే జరిగితే హిందూపురం మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు బాలయ్య మార్కును నిలబెట్టి తరతరాలకు అన్నగారి ఇలాకాను ఎవరు బద్దలు కొట్టలేనంత స్థాయికి నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని స్థానిక ప్రజలు నందమూరి అభిమానులు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు.**

## ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని తహశీల్దార్‌కు విజ్ఞప్తి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : చెరువుకట్ట తెగి పండమేరు వంకకు వరద పొటెత్తడంతో తమ గుడిసెల్లోకి నీరు చేరి సర్వం కోల్పోయామని, మాకు నష్టపరిహారం అందించి... మరో ప్రాంతంలో ప్రభుత్వ స్థలంలో మాకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని ఉప్పరపల్లి పంచాయితీలో న్యూ అంబేద్కర్ కాలనీలో 11 నెలలుగా గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేద ప్రజలు పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో అనంతపురము రూరల్ మండల తహశీల్దార్ మోహన్‌కుమర్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీరనారప్ప మాట్లాడుతూ వందలాది మంది గుడిసెల్లోకి నీరు చేరి బట్టలు, నిత్యవసర వస్తువులు తడిసిపోతే కనీసం వారికి భోజనం,వసతి సౌకర్యాలను కూడా అధికారులు కల్పించలేదన్నారు. అధికారులు గుడిసెలను తొలగిస్తారని ప్రజలు ఆందోళనలు చెందుతున్నారని, ప్రత్నామాయ స్థలాలు చూపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, ఓబుళరాజు,యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం టిడిపి కుటుంబ సభ్యులకు భరోసా

### – టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప



**హిందూపురం మేజర్ న్యూస్:** టిడిపి అధినాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు జిల్లాలోఎంతో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం టిడిపి కుటుంబ సభ్యులకు భరోసా కలిగిస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షుడు వడ్డే అంజనప్ప పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం గోరంట్ల గ్రామంలో జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ హాజరై నారు.ఈ కార్యక్రమంలో కొల్లకుంట అంజనప్ప మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ లేని విధంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారని సభ్యత్వం తీసుకున్న వారికి ఎంతగానో లాభాలు ఉన్నాయన్నారు. జిల్లాలో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో టిడిపి సభ్యత్వ కార్యక్రమం విస్తృతంగా సాగుతుందన్నారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి ఇటు పార్టీ పరంగా అటు ప్రభుత్వ పరంగా ఎంతగానో ఉపయోగలు ఉన్నాయన్నారు. సభ్యత్వం తీసుకున్నవారు ప్రమాదవశాత్తు గాయపడిన, మృతి చెందిన అట్టివారికి ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని టిడిపి నాయకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు బుక్కపట్నం బాలురు ఎంపిక



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా డి ఏస్ ఏ ఇండోర్ స్టేడియం లో జరిగిన స్కూల్ గేమ్స్ లో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బుక్కపట్నం విద్యార్థులు సత్తా చాటారు. 89 కేజీలు విభాగంలో కే గణేష్ రెడ్డి పదవ తరగతి. 81 కేజీల విభాగంలో ఎస్. ముక్తీయర్ . అండర్ -19 విభాగంలో పవర్ లిఫ్టింగ్ లో 68 కేజీల విభాగం ఏ మంజునాథ్ పదవ తరగతి .50 కేజీలు విభాగం ఎం .మోహన్ కృష్ణ 9వ తరగతి. ప్రతిభ కనబరిచారు విద్యార్థులు నవంబర్ 2 నుంచి తెనాలిలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పిడి నాగరాజు తెలియజేశారు. విద్యార్థులను. ప్రధాన ఉపాధ్యాయుడు. జి. జగదీష్ మహమ్మద్ భాష మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్పీ




పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు అమరవీరుల వారోత్స వాలు ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ రత్న పిలుపు మేరకు ఈ శిబిరానికి పెద్ద ఎత్తున పోలీసులు, విద్యార్థులు తరలివచ్చి రక్తదానం చేశారు. ఎస్పీ రత్న మాట్లాడుతూ, రక్తదానం మహత్తర సేవ అని, రక్తం దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే రక్తదానం చేస్తున్న యువకులను, విద్యార్థులను అభినందించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు కృతజ్ఞత తెలుపుతూ ప్రత్యేక పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రత్న మాట్లాడుతూ, విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలు వంటి చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సద్వ్యవహారాలను అలవరచుకోవాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.

# పుట్టపర్తిలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూర విస్తృతంగా పర్యటించారు. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని అక్కడ రక్తం అందజేస్తున్న విద్యార్థులను అభినందించారు. అనంతరం పుట్టపర్తి లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన మహిళా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు వృత్తి విద్యలో మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా జీవనోపాధి పొంది పలు కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా మహిళలు బ్యూటిఫికేషన్, పూలదండ్ల కుట్టడం, బొకేలా తయారీలో వారం రోజులపాటు శిక్షణ పొందాలని, అందుకు రోజుకు 500 రూపాయలు చెల్లించడం జరుగుతుంది అన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని చిత్రావతి నదీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మరో 20 రోజులలో సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. సత్య సాయి బాబా మందిరం కు వెళ్లే దారిలో గణేష్ గేటు వద్ద, ఆర్టీసీ బస్టాండ్, గోపురం గేటు వద్ద ప్రైవేటు వాహనాలు అడ్డుపెట్టి భక్తులకు అసౌకర్యం కలిగించేలా వ్యవహ రిస్తున్నట్టు తనకు ఫిర్యాదులు అందుతున్నాయని పోలీస్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం కర్ణాటక నాగేపల్లి లోని సచివాలయం 1,2 లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు కొంతమంది గైర్హాజరు కావడంతో ఎమ్మెల్యే రిజిస్టర్ బుక్ లో వారికి సెలవు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కోసం బాధ్యతాయుతంగా ఉద్యోగులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ, ఆదినారాయణ రెడ్డి, బేకరీ నాయుడు, దేవేంద్ర ఉన్నారు.

# పేదలు తినే అన్నంపై దుష్ప్రచారం చేస్తారా?

**– అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం – ఓల్డ్ టౌన్ లో అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**– క్యాంటీన్ లోనే భోజనం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి – త్వరలో మరో 2క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పేదలకు మూడు పూటలా కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్ భోజనం నాణ్యత లేదని దుష్ప్రచారం చేస్తారా అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం మధ్యాహ్నం నగరంలోని ఓల్డ్ టౌన్ గుత్తి రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు, అధికారులు వచ్చారు. అక్కడ భోజనం నాణ్యతను పరిశీలించారు. ఆయన స్వయంగా అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యతపై అక్కడ తింటున్న కూలీల అందరిని అడిగి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ భోజనం బాగుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లు ఏర్పాటు అయిన తర్వాత ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. ముఖ్యంగా భోజనం నాణ్యత పై ప్రతి ఒక్కరి నుంచి సంతృప్తి కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్లుగా ఈ క్యాంటీన్లు లేక ఎక్కువ ధర పెట్టి హొటళ్లలో భోజనం తినలేక అర్ధాకలితో ఉండేవారని.. కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. కానీ దీనిపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇది ఎంత మాత్రం సరికాదని దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పెద్దాయని భోజనం బాగుందని చెబితే.. దానిని మరో రకంగా ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు అదే పెద్దాయనతో నేను మాట్లాడితే.. భోజనం చాలా బాగుందని.. గతంలో కూడా ఇదే విషయాన్ని చెప్పానన్నారు. అ నాణ్యతలో ఎక్కడా రాజీలేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకే మూడు పూటలా భోజనం పెడుతున్నారన్న సంతృప్తి..ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందని దగ్గుపాటి అన్నారు. త్వరలోనే మరో రెండు అన్న క్యాంటీన్ లను నగరంలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్,టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, కురుబ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇస్మాయిల్, పోతుల మంజునాథ్, సుంకన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధికారులు గైర్హాజరు

### -కనీస సమాచారం కూడా ఇవ్వని విద్యుత్ ఏఈ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము అర్బన్, రూరల్ మండలాల తహశీల్దార్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన మండల ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. రెండు కార్యాలయాల్లోనూ ప్రధాన శాఖలైన విద్యుత్ శాఖ నుంచి అయితే ఒక్క అధికారి లేదా, సిబ్బంది హాజరు కాకపోవడం గమనార్హం.సీఎస్‌డిటిలు కూడా అంతే రెండు చోట్ల హాజరు కాలేదు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ తప్పనిసరిగా మండల స్థాయి ప్రజా సమస్యల వేదికలో అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని ఇచ్చిన ఆదేశాలను మండల స్థాయి అధికారులు అమలులో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఐసీడిఎస్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మాత్రమే హాజరయ్యారు. విద్యాశాఖ నుంచి ఎంఈవో ఉన్నతాధికారుల నుంచి సమావేశాలు ఉండటంతో హాజరు కాలేదని తహశీల్దార్ హరికుమర్ తెలిపారు. ప్రజల నుంచి కుల,ఆధాయ ధృవీకరణ పత్రం, ఇళ్ల పట్టాలివ్వాలని మూడు ఆర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. అనంతపురము రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మోహన్‌కుమర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు కూడా ఐసీడిఎస్, హౌసింగ్, వెలుగు, ఆర్‌డబ్ల్యూఎస్,ఇరిగేష్‌శాఖ, అధికారులు మాత్రమే హాజరయ్యారు. విద్యుత్, సీఎస్‌డిటి, వ్యవసాయ,విద్య, పశుసంవర్దకశాఖ నుంచి అధికారులు హాజరుకాలేదు. ప్రజల నుంచి భూముల సమస్యలపై నాలుగు ఆర్జీలు స్వీకరించినట్లు తహశీల్దార్ మోహన్‌కుమర్ తెలిపారు. అనంతపురము రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో నూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఎంపీడీవో దివాకర్ నిర్వహించి ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో చంద్రకళ, ఈవోఆర్డీ వెంకటనాయుడు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదే ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్ష

**-పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత**
**-మంత్రి పేరు చెప్పి దందాలు చేస్తే చర్యలు తప్పవు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదే ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్ష అని రాష్ట్ర చేనేత జౌళి శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొనడం జరిగింది. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా దివంగత నేత నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది. పార్టీ స్థాపనలోనే సభ్యత్వ నమోదును కూడా ప్రారంభించి సభ్యత్వం తీసుకున్నవారికి ప్రత్యేక గుర్తింపు ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రూ. 2లతో ప్రారంభమైన సభ్యత్వ నమోదు నేడు రూ. 100లుగా పెంచడమే కాకుండా సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు వినూత్నంగా రూ. 5లక్షల భీమా సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఏవైనా అనుకొని పరిస్థితుల్లో కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి భీమా సౌకర్యంతో పాటు విద్య, ఆరోగ్య సౌకర్యాలను కూడా సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తకు లభిస్తుందన్నారు. మంత్రి పేరుతో చెప్పి ఏవరైనా దందాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ లేఅవుట్లు ప్రోత్సహించిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ అధ్యక్షులు రఘునాథరెడ్డి, బాలకృష్ణచౌదరి, ఉత్తమరెడ్డి, నిడుమామిడి, బెల్లాలచెరువు చంద్ర, నరేశ్, నాగరాజు, అజంతుల్లా, సుధాకర్‌రెడ్డి, కన్నారెడ్డి, అశోక్, తిరుపాల్, మహమ్మద్, ఉమర్ ఖాన్, శ్రీనివాసులు, రాజారెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బత్తలపల్లి బీసీ

# హాస్టల్లో సమస్యలు పరిష్కరించండి..!

**-బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు టిడిపి నేతలు వినతి...**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బీసీ హాస్టల్ లో సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్ర నాయుడు, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి విన్నవించారు. సోమ వారం పెనుగొండ టిడిపి కార్యా లయంలో మంత్రి సవితమ్మను కలిశారు. ఈ సంద ర్భంగా బీసీ హాస్టల్ లో విద్యార్థులు బాత్రూ ములు, వసతులు మొదలగుఅనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. సమస్యలను పరిష్కరించాలని ఆ మీ దృష్టికి తీసుకువెళ్లారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి : ఎస్సై

**-నేడు రామగిరి పోలీస్ స్టేషన్లో ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు ...**



**రామగిరి మేజర్ న్యూస్:** రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. నేడు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రామగిరి మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఎందరో పోలీస్ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా జరుగుతున్న ఈ పోలీస్ అమరవీరుల వారోత్సవంలో భాగంగా మండలంలోని యువత పెద్ద ఎత్తున విచ్చేసి రక్తదానం చేసి ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన కోరారు.

# టపాసుల విక్రయ కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు పాటించండి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బాణసంచా విక్రయించే కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు పాటిం చాలని బత్తలపల్లి తహసిల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రంలో ఏర్పా టు చేస్తున్న బాణసంచా విక్రయ కేంద్రాలను ఆమె పరిశీలిం చారు. ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలో ఎలాంటి ప్రమాద సంఘటనలు జరగకుండా ప్రభు త్వం సూచించిన విధంగా తగు జాగ్రత్తలు తీసుకుని దుకాణాలను ఏర్పాట్లు చేసుకోవాలని దుకాణ నిర్వాహకులకు తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి వీఆర్వో ప్రతాప్ పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమే టపాసులను విక్రయించాలి - ఆర్డిఓ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 30వ తేదీ నరక చతుర్దశి, 31వ తేదీ దీపావళి సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రజలందరూ కూడా దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అదేవిధంగా లైసెన్స్ కలిగిన టపాసు అమ్మ కప్పు దారులు నియమ నిబంధనల ప్రకారమే టపాసులను విక్రయించాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశ భవనంలో అనుమతి పొందిన టపాసుల విక్రయ దారులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, స్థానిక ఎమ్మార్వో నటరాజ్, ఫైర్ ఆఫీసర్ రాజు. వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, ముదిగుబ్బ రూరల్ సీఐ. శ్యామ్ రావు పాల్గొని స్థానిక ప్రభుత్వ క్రీడా మైదానంలో టపాసుల విక్రయ పద్ధతి పై పలు విషయాలను తెలియజేశారు. అనంతరం ఆర్డిఓ మహేష్ మాట్లాడుతూ ఎక్కడ కూడా ఎటువంటి సంఘటనలు జరగకుండా, సాఫీగా జరిగే విధంగా సహకరించాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా సూచించిన నియమాలను తప్పక పాటించాలని తెలిపారు. డివిజన్ పరిధిలోని ఐదు మండలాలలో మొత్తం 20 మంది మాత్రమే టపాసుల విక్రయము కొరకు అనుమతి పొందాలని తెలిపారు. ఇందులో ధర్మవరం ఏడు దుకాణాలు, బత్తలపల్లి రెండు దుకాణాలు, ముదిగుబ్బ ఏడు దుకాణాలు, తాడిమర్రి ఒక దుకాణం, చెన్నై కొత్తపల్లి మూడు దుకాణాలు కలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏఓ- కతీ జూన్ కుప్రా డివిజన్ పరిధిలోని ఎమ్మార్వోలు స్వర్ణలత, నారాయణస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**- జిల్లా బీసీ సంక్షేమ సంఘం**
**జిల్లా అధ్యక్షులు నామాల శంకరయ్య**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 27వ వార్డులో వైయస్సార్ కాలనీలో గల బీసీ సంక్షేమ సంఘం సాకే రామచంద్ర అధ్యక్షులు మృతి చెందడంతో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల శంకరయ్య ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నామాల శంకర, నరసింహులు వారు మాట్లాడుతూ రామ్ చంద్ర హఠాత్ మరణం మా సంఘానికి తీరని లోటు అని, ఒక మంచి నాయకున్ని కోల్పోవడం మాకు చాలా బాధగా ఉందని వారు తెలిపారు. తదుపరి మృతి చెందిన సాకే రామచంద్ర భార్యకు 11 వేల రూపాయలు, అందులోనే 5000 రూపాయలు జిల్లా అధ్యక్షులు నామాల శంకర సొంత డబ్బులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ 6000 రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండి వెంకటేష్, జంగమన్న, తిరుపాల్, అన్నం లక్ష్మీనారాయణ, యోగానంద, రేగాటిపల్లి రవి, వెంకట్ రాముడు, నాగేంద్ర, నామాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 24న నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు పంపిణీ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2023-24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు నవంబర్ 24వ తేదీన అనంతపురం పట్టణంలోని జయమ నెమ్మ కళ్యాణ మండపంలో ప్రతిభా పురస్కా రాలను పంపిణీ చేయనున్నట్లు నాయీ బ్రాహ్మ ణ ఉద్యోగ సాంస్కృతిక సంక్షేమ సంఘం సభ్యు లు తెలిపారు. తాడిపత్రి పట్టణంలో నాయి బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లా డారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 480, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 520 మార్కులు పైబడి సాధించిన వారు అర్హులు అన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 850, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు 900 మార్కులు పైబడి సాధించినవారు నవంబర్ 15వ తేదీ లోపు జర్నలిస్టు రమేష్ బాబు 9963032014 చిరునామాకు దరఖాస్తులను పంపించా లన్నారు. నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు శంకర్ నారాయణ, రమణ, గిరి, మద్దిలేటి, జర్నలిస్టు రమేష్ బాబు పిలుపు నిచ్చారు.

## కూటమి ప్రభుత్వంలోనే

# రైతులకు పెద్దపీట : మంత్రి సవితమ్మ





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మన దేశానికి రైతన్న వెన్నెముకుగా భావించే తరుణంలో రైతులకు పెద్దపీట వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రైతుల అభ్యున్నతి కూటమితోనే సాధ్యమని బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చెరువు కింద ఉన్న హంద్రీ-నీవా కాలువను, రైతులు వేసిన పంట పొలాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ హంద్రీ-నీవా కాలువ త్రవ్వేటపుడే తమ ఆవేదనను నాయకుల దృష్టికి తీసుకెళ్ళామని, కాలువ త్రవ్వే అధికారులకు వినతి పత్రం అందించామని, పది సంవత్సరాలు గడుస్తున్న తమ కష్టాలు తీరలేదని, తమ పంట పొలాలకు నీరు లేక నష్టపోతున్నామని రైతులు మంత్రి సవితమ్మతో మొర పెట్టుకున్నారు. ఈఈ శ్రీనివాసులతో మాట్లాడుతు రైతులు కష్టాలు పడకూడదని,వెంటనే రైతు పంట పొలాలకు వెంటనే నీరు అందేలా చూడాలన్నారు, విలేఖరులతో మాట్లాడుతు గత పాలకులు చేసిన తప్పులు వల్లే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, రైతులు కష్టపడుతున్నారని, మా నాయకుడు, సియం చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరు బాగుండాలనే లక్ష్యంతో కష్టపడుతున్నారని, సోమందేపల్లి చెరువు కింద ఉన్న దాదాపు 500 ఎకరాల పంట పొలాలకు నీరు వచ్చేలా కృషీ చేస్తామని, రైతు ఆనందంగ ఉంటే దేశం, రాష్ట్రం సుభిక్షంగ ఉంటుదన్నారు, రైతుల పొలాలను చూపిస్తు, విరి సమస్యను మంత్రి సవితకు దగ్గరుండి క్షుణ్ణంగ వివరించారు ఆమె వెంట హిందూపూరం పార్లమెంటు తేదేపా కార్యదర్సీ నీరుగంటి చంద్రా, మాజి జెడ్పిటీసి వెంకటరాముడు, కన్వీనర్ సిద్దలింగప్ప, పట్టణ అద్యక్షులు వడ్డి సూరీ, డివీ ఆంజనేయులు, చాకార్లపల్లి శ్రీరాములూ, సంజీవరెడ్డి, హరికృష్ణ, గంగమ్మ గుడి పూజారీ, కోతుల మూర్తి, మాజి ఎంపిటిసి కిష్ట, పూజారీ మురళి, మద్దిలేటీ, చెన్నాపురం అంజి, తేదేపా నాయకురాలు అనుసూయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



రొళ్ల మండలం న్యూస్: మండలం లోని తహసిల్దారి కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికే అని తెలియజేసిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. రొళ్ళ మండలంలోని తహసిల్దారు కార్యాలయంలో మండలాలకు సంబం ధించిన వివిధ సమస్యలపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజలు అందించిన వినతి పత్రాలలో ఫెన్షన్ మంజూరు కొత్త ఇల్లు, మంజూరు తాగునీరు, సాగునీరు వన్ బి అడంగల్ ఈపాస్ పుస్తకం తదితర సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు అధికంగా ఉన్నాయని తెలిపారు.ఈ ప్రజా సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే,ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# 6వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు

## – హాజరైన పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్



కదిరి, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ 6 వ వార్డు లో వార్డు ఇన్చార్జి చైతన్య ఆధ్వ ర్యంలో సోమవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ కార్యక ర్తలకు ప్రమాద బీమా రెండు లక్షలు ఉన్నదా న్ని ఐదు లక్షల రూపా యలు పెంచడం జరిగిందన్నారు. అలాగే సభ్యత్వం చేసుకున్న వారి కుటుంబ సభ్యులకు విద్య వైద్య ఉపాధి కోసం పార్టీ తరపున సహాయం ఉపయోగ పడుతుందని, పార్టీ సభ్యత్వం చేసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడి అని చెప్పుకోవడంలో గర్వంగా ఉంటుందని సభ్యత్వం చేసుకోవ డం ద్వారా అనేక ఉపయోగాలు కలుగుతాయని తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎ న్టియుసి రాష్ట్ర సెక్రెటరీ ఖాతాబ్ ,6వ వార్డు బండల్ నాయుడు బూత్ కన్వీనర్ మహబూబ్, శేషు, చెన్నకేశవులు, నౌషాద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# చీకరేవులపల్లిలో గ్రామసభ



**అమడగూరు, మేజర్ న్యూస్:** భూ సమస్యలు పరిష్కారానికే గ్రామ సభలు నిర్వహిస్తు న్నట్లు తహసిల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. మండ లంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్ పీఎం లు ఉండే రైతులు గ్రామసభలుకు హాజరై భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ రామ నాథరెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని చీకరేవుల పల్లి రెవెన్యూ గ్రామం లో రీ సర్వే పూర్తయిన రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో తహసిల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్క రించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తుంద న్నారు. ఈ గ్రామ సభలు ప్రతి ఒక్క రైతుకు తమ భూ సమస్యలు పరిష్కరిం చేందుక, ఈ గ్రామ సభలు ఎంతో దోహదపడతాయన్నారు. మండలంలో ఈనెల 18 నుంచి నవంబర్ రెండో తేదీ వరకు రి సర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, వీఆర్వోలు హరి నాథ్,స్వామి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం : సిడిపిఓ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని నల్లచెర్లోపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహిస్తున్న రామ కృష్ణమ్మ (58) సోమవారం విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందింది. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు అందిస్తామని సిడిపిఓ సరస్వతీ తెలిపారు. ఉదయం కేంద్రంలోని పిల్లలకు ఆహారం అందించిన అనంతరం కేంద్రంలో రామకృ ష్ణమ్మ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయిందని చుట్టుప్రక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం తరలించడానికి 108 వాహనానికి సమాచారం ఇచ్చారన్నారు. అప్పటికే ఆమె మృతి చెందిందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం అందించడానికి ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లలిత, రజియా తదితరులు పాల్గొన్నారు.

# బాలేపల్లి తాండాలో పడకేసిన పారిశుద్ధ్యం..

## – రోగాలబారిన ప్రజలు పట్టించుకొని అధికారులు



**నల్లచెరువు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాలేపల్లి తాండా పంచాయతీలో పారిశుద్ధ్యం లోపించింది. తాగునీటి పైపులు పగిలి రోడ్లపై నీరు పారుతుందని, నీరు రోడ్లపై నిలువ ఉండ దంతో బురదమయంగా మారి దోమలు దండయాత్ర చేస్తున్నా యని తండా వాసులు. కాలినడకన వెళ్లే గ్రామస్తులు వృద్ధులు చిన్నపిల్లలు అనేక సార్లు కిందపడి ఆసుపత్రి పాలయ్యారు, నీటి పైపు మరుమతులకు గురై కొన్ని నెలలు కావస్తు న్న పాలకులు అధికా రులు కన్నెత్తి చూడలేదని, పలుమార్లు సమస్య పరిష్కారానికి అధి కారుల దృష్టికి తీసుకు వెళ్ళగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. తాగునీటి ట్యాంకుల వద్ద అపరిశుభ్రత నెలకొనడంతో నీటి కోసం వెళ్లిన వారు సైతం దోమల కాటుకు గురవక తప్పలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నిరంతరం నీరు ప్రవహిస్తూ ఉండడంతో ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టాలంటే భయం వేస్తుందని తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో ఎవరు పరిష్కరిస్తారో దిక్కు తెలియని స్థితిలో ఉన్నామని. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తమ సమ స్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకున్నారు.



**వేదవతి..** తండావాసి రోడ్లపై నీరుపారు తుండటంతో పరిసరాలు బురద మయం అయ్యాయి. సాయంత్రం వేలనుండీ దోమలు విలయ తాండవం చేస్తున్నాయి.అనేక మార్లు ఆసుపత్రి పాలు అయ్యాము. సమస్య పరిష్కరించాలని కోరుకుంటున్నాం.

# శ్రీరామ్ దృష్టికి పొడరాళ్లపల్లి గ్రామ సమస్యలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పొడ రాళ్లపల్లిగ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసు కొని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ తెలిపారు. సోమవారం పొడ రాళ్లపల్లిలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యల సేకరణలో భాగంగా తెలుగుదేశం నాయ కులు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను వారి దృష్టికి తెచ్చారు. జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన రైతులకు నేటికీ పరిహారం ప్రకటించలేదని, నిర్మా ణానికి ఎన్ని భూము లు సేకరిస్తారన్నది ఇప్పటికీ తెలపలేదన్నారు. గ్రామానికి సమీపంలో రిజర్వా యర్ నిర్మాణం చేపట్ట డం వలన గ్రామంలోని అన్ని వీధులు ఇళ్ల క్రింద భాగంలో నీరు పూటగా మారి ప్రవహిస్తోందని, వీటికి మురుగునీరు తోడు కావడం ఎక్కడికక్కడే నిలిచి పోవడంతో రోగాల బారిన పడుతున్నామన్నారు. రిజర్వాయర్ నిర్మాణం కారణంగా గ్రామ ఉనికి ప్రశ్నార్థకమైందని భూములు కోల్పోయిన రైతులకు, పరిహారం ప్రకటించి, గ్రామ పునర్నిర్మాణా నికి సాయం అందించాలని వారు తెలుగుదేశం నాయకుడు తీసుకొని వచ్చారు. గ్రామస్తుల ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి పరిటాల శ్రీరామ్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని సత్వరమే వారి సమస్య పరిష్కారం అవుతుం దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, తుమ్మల సూరి, సూర్య సేకర రాజు కోట్ల బాబి, ఐ టీడీపీ రాజు, పీరా, రాజేష్ నాయుడు, అశోక్ కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి




కదిరి, మేజర్ న్యూస్: మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు రెగ్యులర్ చేయాలని, ఇంజ నీరింగ్ క్లాప్ డ్రైవర్లకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు పనిము ట్లు ఇవ్వాలని, కారుణ్య నియామ కాలు చేపట్టాలని సోమవారం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు జనార్ధన, బాల కృష్ణ, తిరుపాలు, నరసింహమూర్తి, చిన్న కృష్ణ, శ్రీనివాసులు, రాజేష్, రామాంజులు, చంద్రప్ప, సిఐటియు నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్, నారాయణ పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్ర శివారులో అనంతపురం రహదా రి సమీపాన నర్సరీ నిర్వహిస్తున్న నరసిం హుడు (35), సోమ వారం ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ శ్యామ రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కడ ప జిల్లా వేంపల్లి చెందిన 10 సంవత్సరాల క్రితం ముదిగుబ్బకు వలస వచ్చి నర్సరీ నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా నష్టాలు రావ డం, ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మనస్థాపానికి గురి అయ్యి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందాడన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజలు, అధికారుల నీటి సమస్య తీర్చడానికి బోరు ఏర్పాటు

## – ఎంపిపి ఆదినారాయణ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు తమ సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజల, విధులకు హాజరయ్యే అధికారుల సౌకర్యార్థం కార్యాలయాలకు నీటి సౌకర్యం కల్పించడానికి సోమవారం నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయం ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయం, హౌసింగ్, పశు వైద్యశాల, ప్రభుత్వ ఆసుపత్రి తదితర కార్యాలయాలకు ప్రజలు రావడం జరుగుతుందని వారి దాహార్తి తీర్చడానికి, అలాగే ప్రభుత్వ కార్యాలయాలలో నీటి సౌకర్యం కల్పించడాని కి ఈ బోరును విని యోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, పొడరాళ్ల పల్లి సర్పంచ్ నాగభూషణం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్. పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మం డలంలోని దాదిరెడ్డిపల్లి సమీపంలో శ్రీ సోమవతి నదిపై వెలసిన అక్కదేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజరి వెంకటేష్ ఆధ్వర్యంలో అక్కదేవతలకు పూజలు నిర్వహించి, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశి, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నైపుణ్య గణనను పారదర్శకంగా నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ టియస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధిలో నైపుణ్య గణన గణాంకాలు ప్రముఖ పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం డిఆర్డిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య గణన-2024 జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసయ్య, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ హరీష్ లు పాల్గొన్నారు. ప్రతి సెక్టార్లు ప్రోగ్రెస్ కలిగి ఉండాలని, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పరివర్తన చెందుతున్నాయన్నారు. ఆటోమేషన్, కృత్రిమ మేధ, ఆర్థిక వ్యవస్థ కీలకపాత్ర పోషించనున్నాయని,వీటి వల్ల కొత్త అవకాశాలతో పాటు కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు రానున్నాయని, సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో రాగల మార్పులకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉద్యోగాలు పొందడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టత్మకంగా చేపట్టిన నైపుణ్య గణనను సచివాలయ సిబ్బంది జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ తెలియజేశారు. ఈ జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమంలో సచివాలయ సిబ్బందికి పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వారు చేయాల్సిన విధులు, మరియు నైపుణ్యం యాప్ పై శిక్షణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం ద్వారా జిల్లాలోని స్కిల్ ల్యాండ్ స్కేప్ మెరుగుపరచడానికి విద్యా ఉపాధి యోగ అవకాశాలు మధ్యగల అంతరాన్ని పూరించడానికి సమగ్ర స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తుందని తెలియజేశారు. దీనిలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కి ఎంతో అవకాశాలు ఉన్నాయని, వాటి ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగు పరిచే అవకాశాలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమమని, కావున ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి ఇంటిలో ఉన్న వారి పూర్తి వివరాలను పారదర్శకంగా నైపుణ్య మ్యాప్ నందు నమోదు చేయవలసిందిగా తెలియజేశారు. ఈరోజు జిల్లా స్థాయి శిక్షణ తీసుకున్న వారు రేపు మండల స్థాయిలో మరియు మున్సిపల్ స్థాయిలో మిగతా సచివాలయ సిబ్బందికి, ఎంపీడీవో మరియు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించాలని తెలియజేశారు. శిక్షణ అనంతరం సచివాలయ సిబ్బందికి క్లస్టర్ మ్యాపింగ్ చేసి, నవంబర్ మొదటివారం స్కిల్ సెన్సెస్ ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, సుదర్శన్ రెడ్డి , మాస్టర్ ట్రైనర్ అశోక్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### – కార్యక్రమానికి విశేష స్పందన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. మండల కాంప్లెక్స్‌లోని శ్రీ శక్తి భవన్‌లో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో 235ఆర్జీలు రాగా అందులో 167 భూ సమస్యలపై, 68ఆర్జీలు ఇతర సమస్యలపై ప్రజల నుండి రావడం జరిగింది. పట్టణంలోని ఎముకల గుట్ల పల్లి వద్ద జగనన్న కాలనీ ఏర్పాటు చేయగా దాని పక్కనే దంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల అక్కడ వేసిన వ్యర్థాలతో ఇక్కడ ఉండలేకపోతున్నామని, దానిని మర్చాలని ఆ కాలనీ వాసులు వేడుకోవడం జరిగింది. పట్టణంలోని చికెన్ వ్యాపారస్తులు వ్యర్థాలను చిత్రావతి నదిలో, రావికుంటలో వేస్తున్నారని, అలా వేయకుండా వారిపై చర్యలు తీసుకోవాలిన పట్టణ వాసులు కోరగా తహాశీల్దారు, సిఐలు ఒక కమిటీగా ఏర్పడి వ్యర్థాలు వేసే వారిపై చర్యలు తీసుకోవాలిన ఆమె ఆదేశించారు. నాసన్‌బెల్ పరిశ్రమలు ఏర్పాటు కోసం భూములను తీసుకోవడం సమయంలో భూ నిర్వాసిలకు పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అయితే ఆ కంపెనీ వారు స్వీపరు, అటెండర్, ఉద్యోగాలు కూడా ఇవ్వడం లేదని, భూములు కోల్పోయిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని భూనిర్వాసితులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పలువురు తమ భూములను ఇతరులు అక్రమంగా అడంగల్‌లో నమోదు చేసుకున్నారని, వాటి వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ప్రజల నుండి అత్యధికంగా భూ సమస్యలపైనే ఫిర్యాదులు అందాయని, వాటిని పరిష్కరించవల్సిందిగా రెవిన్యూ అధికారులను ఆదేశిస్తామన్నారు. అలాగే రెడ్డిచెరువు పల్లి పంచాయతీలో గత మూడు నెలలుగా సర్పంచ్ కనిపించకపోవడం వల్ల పంచాయతీలో తీవ్రమైన నీటి సమస్య నెలకొందని, ఆ సమస్యను పరిష్కరించే నాథుడే కనబడటం లేదని, వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని రెడ్డి చెరువు పల్లి గ్రామస్తులు ఆమెను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి అధికారులతో పాటు మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, బాలకృష్ణ చౌదరి, ఉత్తమరెడ్డి, నరేశ్, అశోక్, రాజారెడ్డి, వేణుగోపాల్, సుబ్బారెడ్డి, వృషభదేవుడు, రమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం

### రక్తదానం చేసిన వారిని అభినందించిన డిఎస్పి మహేష్



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ నందు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేష్ మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు, పోలీసు సిబ్బంది, వివిధ పార్టీల నాయకులకు, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. రక్తదానం చేయడం అంటే మరొకరికి పునర్జనమని ఇచ్చినట్టే అన్నారు. చాలామంది తలసేమియాతో బాధపడుతున్నారని తలసేమియా బాధితులకు ప్రాణదానం చేయవలసిన బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, సామాజిక సేవకులు లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, టిప్పు సుల్తాన్ యూనిటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారుక్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్, నాజిమ్, రవీంద్రనాథ్, హరి, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

### కోనఉప్పలపాడు గ్రామపంచాయతీ ఓబులాపురంలో

# చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి కొన ఉప్పలపాడు, ఓబులాపురం గ్రామాలకు సంబంధించి ఆర్‌డిటి సంస్థ ఆర్థిక సహాయంతో రూ.40లక్షలతో భూగర్భ జలాల అభివృద్ధికి చెక్ డాములు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎకాలజీ డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ మురళీధర్, సెక్టర్ టీం లీడర్ ఇంజనీర్ బాలాజీ నాయుడు, మున్నూరు స్వామి, ఉప్పలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ మారికే రామలక్ష్మమ్మ రామాంజనేయులు, రామకృష్ణ, రాయలసీమ జిల్లాల యువసేన అధ్యక్షులు గండికోట లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నరసింహ, ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 92 పిటీషన్లు

### – జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" లో జిల్లా ఎస్పీ పి.జగదీష్ 92 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఈరోజు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛ గా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబం ధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పాల్గొని పిటీషన్లు చూశారు.

# మన ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగితే ఎలా?





**-గత ప్రభుత్వంలో కక్ష సాధింపులతో రేషన్ కార్డులు తొలగించారు**

**-ఇప్పుడు పింఛన్లు రావడం లేదు.. ఉచిత గ్యాస్ సిలిండర్లు రావు**

**-ఎన్డీఏ సానుభూతిపరుల రేషన్ కార్డులు పునరుద్ధరించండి**

**-పరిటాల శ్రీరామ్ తో కలిసి మూడు నియోజకవర్గాల కన్వీనర్లు మంత్రి సవితకు వినతి**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రభుత్వం మారినా ఎన్డీఏ సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోతున్నాయని.. శ్రీ సత్యసాయి జిల్లాలోని 3 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను పెనుకొండలో కలిశారు. గత వైసీపీ ప్రభుత్వంలో కక్ష సాధింపులతో ఎన్డీఏ సానుభూతిపరులకు సంబంధించిన రేషన్ కార్డులు ఇష్టానుసారం తొలగించారని.. దాని వలన నేటికీ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాలకు చెందిన అన్ని మండలాల కన్వీనర్లు, ముఖ్య నాయకులు పరిటాల శ్రీరామ్ తో సమావేశమై రేషన్ కార్డుల తొలగింపు అంశంపై చర్చించారు. అనంతరం అంతా కలసి పెనుకొండలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఈసందర్భంగా పార్టీ సానుభూతిపరులకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. సూపర్ సిక్స్ పథకం అమల్లో భాగంగా పింఛన్ల పెంపు, ఈ దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు పై ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో హర్షం వ్యక్తమవుతోందని.. కానీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు కొంతమందికి ఈపథకం విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు. అందుకే గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన తెల్ల రేషన్ కార్డులను పునరుద్ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్హత ఉన్న వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని.. అదే సందర్భంలో ఇన్ని రోజులు అర్హత లేకున్నా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి పొందిన వారి కార్డులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు చెప్పిన అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈవిషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల తొలగింపు వలన ఎంతో మందికి అన్యాయం జరిగిందన్నారు. అందుకే తామంతా కలిసి ఈ విషయాన్ని ప్రభుత్వంలో అందరి దృష్టికి తీసుకెళ్తున్నట్టు వివరించారు....

**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా.. మంత్రి సవిత**

పరిటాల శ్రీరామ్, మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు తీసుకొచ్చిన ఈ అంశాన్ని కచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సవిత అన్నారు. కార్యకర్తల మనోభావాలు, వారి కష్ట నష్టాలు చూడటంలో దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ఎప్పుడూ ముందుండే వారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఆయన బాటలోనే పరిటాల శ్రీరామ్ కూడా కార్యకర్తలు పడుతున్న ఇబ్బందిని ప్రతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తుండటం చాలా అభినందనీయమన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రితో చర్చించి.. రేషన్ కార్డులు, పింఛన్లు పునరుద్ధరించేలా నా వంతుగా ప్రయత్నిస్తానన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో లాగా మనం కక్ష సాధింపులకు పోకుండా.. జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేద్దామని మంత్రి సవిత అన్నారు.

# టపాసుల విక్రయ కేంద్రాల స్థలమును పరిశీలించిన ఆర్డీఓ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 29, 30వ తేదీ దీపావళి పండుగను పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఏర్పాటు చేసే టపాసుల విక్రయ దుకాణ స్థలమును వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో లైసెన్స్ కలిగిన ఏడు మందికి మాత్రమే టపాసుల విక్రయ అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే సమావేశంలో విద్యుత్తు, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఫైర్ విభాగాలతో తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ సర్క్యూట్ కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అక్కడి వారికి తెలియజేశారు. ప్రతిదుగ దుకాణానికి మూడు అడుగుల దూరం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాన్ని కొనిస్తుందని తెలిపారు. అదేవిధంగా టపాసుల స్టాకును పట్టణానికి దూరంగా ఒకచోట ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అవసరమున్నప్పుడే స్టాకులు తెప్పించాలని తెలిపారు. ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా అన్ని ప్రభుత్వ అధికారులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కేవలం



ఇనుప రేకుతో కూడినటువంటి గదులను నిర్మించాలని తెలిపారు. ప్రతి దుకాణం దగ్గర నీరు ఇసుక తప్పనిసరిగా ఉండాలన్నారు. తదుపరి పాటించాల్సిన పలు సూచనలను జాగ్రత్తగా వివరించడం జరిగిందని తెలిపారు. వీరి వెంట ఎమ్మార్వో నటరాజ్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఫైర్ ఆఫీసర్ రాజు, సిఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## దోమల నివారణకు చర్యలు

**తాడిపత్రి మేజర్ న్యూస్:**

పట్టణంలోని 30 వార్డు టీచర్స్ కాలనీలో కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున దోమల నివారణకు చర్యలు చేపట్టారు. కురిసిన వర్షాలకు టీచర్స్ కాలనీలోని ఖాళీ ప్రదేశాలలో వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో దోమల వ్యాప్తి ఎక్కువ ఉందని దోమల నివారణకు మునిసిపల్ పారిశుధ్య కార్మికులతో వర్షపు నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయించి స్ప్రేయింగ్, మరియు బ్లీచింగ్ చేయించినట్లు ఆయన తెలిపారు.

**తెలుగుదేశం పార్టీ**

## సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యాటకల్లు గ్రామపంచాయతీ నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశం మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ చిత్తయ్య, బెస్త ఆంజనేయులు, బోయ రామంజి, ధోనతిమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందులు పడకూడదని మంచి ఉద్దేశంతో 100రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే 5లక్షల రూపాయలు బీమా ఉపాధి వైద్య విద్యతో పాటు చనిపోయిన మట్టి ఖర్చులకు గాను నగదు అందించేలా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు టి జై రాములు ఆయకట్టు సంఘం మాజీ అధ్యక్షులు ఈడిగ వెంకటేశులు, దొనతిమ్మ, శివకుమార్, గొర్ల వెంకటేశులు, ఆనిమేటర్ కృష్ణమూర్తి, ఈడిగ రామాంజనేయులు, వార్డ్ మెంబర్ రామాంజనేయులు, మారుతి, అన్వేష్, పోస్ట్ మారుతి కుమార్, మహిళా కార్యకర్తలు గొల్ల జయమ్మ, వరలక్ష్మి, ఈరక్క తదితరులు పాల్గొన్నారు.

**ఎంవిఆర్‌పిఎస్**

## ఉపాధ్యక్షుడుగా సాకే మంజునాథ్ నియామకం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణానికి చెందిన సాకే మంజునాథ్ మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి (ఎంవిఆర్‌పిఎస్) ధర్మవరం టౌన్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండ ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లా ఇంచార్జ్ చింతకాయల నరేష్ ఆధ్వర్యంలో ప్రకటించడం జరిగింది. వాల్మీకి కులాభివృదికి గ్రామాల్లో ఐక్యతకు, భవిష్యత్తు ఉద్యమాలకు వాల్మీకి బిడ్డలను తయారు చేసేలా కృషి చెయ్యాలని రాష్ట్ర కమిటీ వారికి ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు వంటరమేష్, ధర్మవరం పట్టణ అధ్యక్షుడు బాచి, వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

**నిరుపేదలకు**

## ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయండి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయాలని సోమవారం టిటిడి కళ్యాణ మండపంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు కలెక్టర్ డా వినోద్ కుమార్‌కు గుంతకల్లు మండల అధ్యక్షుడు టి రామాంజినేయులు, తదితరులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోను, కసాపురం గ్రామంలో అనేక మంది పేదలు ఇళ్లు లేక బాడుగ ఇళ్లలో వుంటు బాడుగ కట్టలేక అనేక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, వీరందరు ఎసీ, ఎస్టీ, బిసి మైనార్టీల కులాలకు చెందిన వారని, వీరందరు వివిధ రకాల కూలీ పనులు చేస్తు జీవించడం జరుగుతుందన్నారు. వీరు చేస్తున్న కూలీలకు వారి బ్రతుకు సాగడమే కష్టంగా ఉంది, అలాంటి పరిస్థితిలో వీరు స్థలం కొనుగోలు చేసుకోనే పరిస్థితిలలో లేరు, కావున వీరందరికి పట్టాలు ఇవ్వాలని గతంలో అనేక ఆర్జీలు ద్వారా ఎమ్మార్వోకు, ఆర్‌డిఓకు విన్నవించుకోవడం జరిగింది, కానీ వారు ఇంతవరకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదు. కావున మీరైనా ఈ పేదల పరిస్థితులను గమనించి వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహవసతి కల్పించవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జన సేన సంఘాల వ్యవస్థాపకులు చిన్నా, బి రామాంజి, ఎం జక్కన్న, జనాయ్య, శీనప్ప, ఎల్లప్ప, ఎం శైలజ, తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని పునరుద్ధరించి పేద విద్యార్థులను ఆదుకోండి..

**- మధ్యాహ్న భోజన పథకం అమలు చేయండి - కాస్మొటిక్ చార్జీలు 3వేలకు పెంచండి.**

**- పలు సమస్యలపై తాసిల్దార్ కరుణాకర్‌కు వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్**



**మడకశిర, మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం వారు చేపట్టారు.. కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన ప్రధానంగా ఫీజు రీయింబర్స్మెంట్ పునరుద్ధరణ , పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద కళాశాల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు వీరేష్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈ రేష్ మాట్లాడుతూ, హాస్టల్లో ఉన్న కళాశాల విద్యార్థినిలుకు కనీస వసతి సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సమయానికి అనుకూలంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బస్సులు నడపాలన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను విడుదల చేసి పేద విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ధరలకు అనుగుణంగా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను 3 వేలకు పెంచాలన్నారు. అదే విధంగా జీవో నెంబర్ 77 ను రద్దు చేసి పీజీ చదివి ప్రతి విద్యార్థికి ఫీజు రీయిబర్స్మెంట్ పథకాన్ని అమలు చేసి ప్రభుత్వం పేద విద్యార్థులను ఆదుకోవాలని ఈరెష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ హాస్టల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థినిలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వ బిసి హాస్టల్ లో వర్షం వస్తే అడుగుల మేర వర్షం నీరు చేరుతుందని, అదేవిధంగా జడివానులకు హాస్టల్ పై కప్పు నుండి నీరు కారడం ద్వారా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పైన తెలిపిన సమస్యలను వినతి పత్రం ద్వారా తహసీల్దార్ కరుణాకర్ కు జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ఈరేష్, విద్యార్థులు, కలసి అందజేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ హాస్టల్ ని విజిట్ చేస్తామని, విద్యార్థినిల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని ఆయన వారికి హామీ ఇవ్వగా విద్యార్థులు నిరసన కార్యక్రమం విరమించారు. అనంతరం విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం తహసిల్దార్ కరుణాకర్ సోమవారం హాస్టల్ ను పరిశీలించి, హాస్టల్లోనీ సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈరేశ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల , వృత్తివిద్య కళాశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అవగాహన

**నల్లమాడ, మేజర్ న్యూస్:** సమాచారం హక్కు చట్టం - 2005 పైన సోమ సోమవారం రైతు సేవా కేంద్రంలలో పనిచేయుచున్న రైతు సేవా సహాయకులకు సహాయ వ్యవసాయ సంచాలకులు, కదిరి సత్యనారాయణ అవగాహన కల్పించారు. ఏడిఏ మాట్లాడతూ సమాచార హక్కు చట్టం మే 11, 2005 నుండి అమలులోకి వచ్చిం దని, ఈ చట్టం లో ప్రతి పౌరుడికి చట్టం వినియోగించుకోను హక్కు ఉందని తెలిపారు. ప్రతి విభాగంలోనూ సహాయ పౌర సమా చార అధికారి, పౌర సమాచార అధికారి, మొదటి అప్పిలెట్ అధికారి జిల్లాలోనూ, రెండవ అప్పిలెట్ అధికారి రాష్ట్రానికి సంబందించినవారై ఉందురని తెలిపారు. సెక్షన్ 6 కింద సమాచారం కోసం అభ్యర్థన చేయవచ్చు. అభ్యర్థి తమకు కావలసిన సమాచా రాన్ని పేపరు కానీ, రికార్డ్ కానీ సమాచారం కి సంబంధించిన సిడిలు కానీ అడగవచ్చున్నారు. అభ్యర్థి అడిగిన సమాచారాన్ని పౌర సమాచార అధికారి ధ్రువీకరించి 30 రోజుల లోపు అంది వ్వాలని ,అలా కాని



పక్షంలో అప్పిలెట్ అధికారిని సమాచారాన్ని అడిగే హక్కు ఉంటుందని తెలిపా రు. ప్రతి ఉద్యోగి సమాచారం హక్కు చట్టం పై అవగాహన కలిగి వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసా యధికారి సుమతి, ఏ ఈ ఓ రంగాచారి, రైతు సేవా కేంద్రం సహాయ కులు,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఏ ఎస్కేయూ మొదటి మహాసభ లోగో ఆవిష్కరణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఎస్కేయూ మొదటి మహాసభ లోగోను యూనివర్శిటి వైస్‌చాన్సలర్ అనిత సోమవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలు, యువత ఎదుర్కోంటున్న సమస్యలపై నిరంతరం ఏఐఎస్ఏ పోరాడుతుందని పేర్కొన్నరు. దేశ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో కళాశాలలో విద్యార్థుల హక్కుల కోసం విప్లవత్మకమైన ఉద్యమాలను చేస్తుందని తెలిపారు. ఎస్కేయు లో గత గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఏ రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. మొదటి మహాసభను విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్య వాదులు యూనివర్సిటీ బోధన బోధనేతర సిబ్బంది విజయవంతం




చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలకృష్ణ ,యూనివర్సిటీ కార్యదర్శి రాజు నాయక్ ,నాయకులు కృష్ణ, ఆనంద్ పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి మహాప్రభో!

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మా పెద్దల నుండి సంక్రమించిన మా భూమిని మా కుటుంబ సభ్యులైన ఒక్కరు అక్రమ పాసు పుస్తకము పొంది భూమిని కాజే శారని మా భూమిని మాకు ఇప్పిం చండి మహాప్రభు అంటూ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ను వేడుకున్నారు. గోరంట్ల మండల పరిధిలోని



పాలసముద్రం గ్రామానికి చెందిన వలి షాబ్ , పాపూ షాబ్ లు సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల సందర్భంగా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. పాలసముద్రం రెవిన్యూ పొలంలో గల సర్వేనెంబర్ 154-9,10 215-3,227-2 ల లో 9.67 సెంట్లు భూమి కలదు, కుటుంబంలో పెద్దవాడైన దస్తగిరి షాబ్ అక్రమంగా పట్టాదారుపాసు పుస్తకాన్ని పొంది ఆ భూమిలో కొంత భూమి ఇతరులకు విక్రయించారని, మాకు న్యాయం చేయాలని కోరారు. వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ బ్రతుకుతున్న మాకు ఎలాంటి ఆధారం లేదని ఉన్న భూమిని సైతం అమ్మి మోసం చేశారని, మాకు జరిగిన మోసం మీద పెనుగొండ కోర్టు నందు కేసు వేసేమని, ప్రస్తుతం పెనుగొండ కోర్టు నందు పెండింగ్లో ఉందని, ఇది కోర్టులో ఉండగానే, దస్తగిరి కొడుకులు హరుణ్ భాషా ,రషీద్, మిగిలిన భూమిని అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని, తక్షణం వారిని అడ్డుకొని క్రయవిక్రయాలను నిలుపుదల చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్ కార్యాలయం గేటు ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మహబూబ్జాన్, ఫర్వింన్ తౌజ్, సేక్షావలి అసియా, ముంతాజ్ షామీర్ మున్నా, హసీనా, తదితరులు ఉన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు**




**అనంతపురము రూరల్, మేజర్ న్యూస్ :** విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుల్లాయిస్వామి ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందని కొనియాడారు. ఇంత ఘన చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో ఉన్న సమస్యలపై రాష్ట్ర మహాసభలలో సుదీర్ఘంగా నాలుగు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి ,రమణయ్య ,రాష్ట్ర సమితి సభ్యులు వెంకట్ నాయక్ ,మహేంద్ర ,అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ ,చందు ,నాయకులు రాజేష్ ,వేణు, శ్యామ్ పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో జనరేటర్ ప్రారంభించిన జిల్లా జడ్జి , జిల్లా ఎస్పీ

**- తొలగిన 25 సంవత్సరాల వైద్య కళాశాలలోని అంధకారం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలో గత 25 సంవత్సరాలుగా జనరేటర్ సౌకర్యం లేకపోవడం వలన కరెంటు పోతే మెడికల్ కళాశాల అంధకారంలో ఉండేది. ఎన్ఎంసి ఇన్స్పెక్షన్లు జరిగేటప్పుడు కరెంట్ పోయినప్పుడు జనరేటర్ సౌకర్యం లేకపోవడం వలన ఎన్ ఎం సి అధికారులు తీవ్ర అసహనం వ్యక్తం చేయడం , రాష్ట్రస్థాయి వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య అధికారులతో, యూనివర్సిటీ అధికారులతో, యు జి సి అధికారులతో జూమ్ సమావేశాలు జరిపేటప్పుడు, వైద్య విద్యార్థుల పబ్లిక్ పరీక్షల సమయాలలో కరెంటు పోయినప్పుడు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనేవారు, ఇది గమనించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్య రావు ఎట్టకేలకు వైద్య విద్యా సంచాలకులు ఆచార్య డాక్టర్ డి.వి.ఎస్.ఎల్ నరసింహంతో మాట్లాడి కేవలం మూడు నెలల్లో జనరేటర్ ఏర్పాటు చేసి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్, జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ప్రారంభం చేసారు. జనరేటర్ ఏర్పాటు పట్ల వైద్య కళాశాల ఉద్యోగులు, వైద్య విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఎస్ హెచ్ ఐ డి సి ఇంజనీర్లు చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాలకృష్ణ, ఎగ్గుని రామాంజనేయులు, వేమారెడ్డి లకు మరియు కళాశాల ఉద్యోగులు వైద్య విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత అధికారులు, మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, అనంత జిల్లా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ లతో మాట్లాడి మరింతగా మెడికల్ కళాశాల ను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేశానని ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు.

### గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమంగా నిర్వహించిన

# ప్రైవేట్ హాస్టల్స్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలి:ఏఐఎస్ఎఫ్

**గుంతకల్లులో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి**

**గుత్తి, పామిడి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కు వినతి పత్రం అందజేత**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం గుంతకల్లు పట్టణంలో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వి. వినోద్ కుమార్ అదేవిధంగా, నియోజకవర్గ కోశాధికారి పి అఖిల్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా కూడా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ప్రైవేట్ హాస్టల్స్ నిర్వహించే విద్యార్థిలతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల పిలుస్తున్నారు. అదేవిధంగా పట్టణంలో ప్రభుత్వ మెడకల్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఎస్సి, ఎస్టి మైనార్టీ వసతి గృహాలను విజిట్ చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టాలని, అదేవిధంగా గుంతకల్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులు విద్యను అభ్యసించుకోకుండా సరైనటువంటి టీచర్స్ లేని పక్షంలో విద్యార్థులందరూ కూడా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు ర్యాంకులు వస్తు మన ప్రభుత్వ పాఠశాలలకు ర్యాంకులు రావడంలో విద్యాశాఖ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరింస్తున్నారు కావున తక్షణమే చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షు కార్యదర్శి బి.రోహిత్ కుమార్, బి.శివమణి, పట్టణ కోశాదికారి వై రాజ్ కుమార్, డిగ్రీ కళాశాల నాయకులు షమీర్, జూనియర్ కళాశాల ప్రధాన కార్యదర్శి షక్షావలి, పట్టణ నాయకులు రాజేష్, ఎర్రి స్వామి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.



# సాగు భూములకు పట్టాలివ్వాలని ధర్నా

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు సర్వేనెంబర్ 535లో సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ కూడేరు మండలంలో 535 సర్వేనెంబర్ లో గత 40 సంవత్సరాలు నుండి పేదలు దళితులు బీసీలు, భూమి లేని నిరుపేదలు, కొండ చెట్లు తొలగించి సదరు చేసి సాగుకు నిరుపయోగంగా భూమిని సాగుకు యోగ్యంగా తీసుకువచ్చి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. సాగు చేసే సందర్భంలో ముగ్గురు అక్కడికక్కడే పొలంలోనే ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందన్నారు. ప్రాణాలు పోయినాయి తప్ప భూమి మాత్రం పేదలకు రాలేదన్నారు, కానీ పేదలకు భూములు ఇవ్వకుండా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల పేరుతో భూమిని వారికి అప్పు చెప్పి పేదలకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. పట్టాలు ఇవ్వాలని అనేకసార్లు రెవెన్యూ అధికారులను ఆర్డిఓ కలెక్టర్ కోరినప్పటికీ అప్పుడు ఇప్పుడు ఇస్తామని మాయమాటలు చెబుతూ ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఇప్పటికైనా సాగుదారులను గుర్తించి ఎవరైతే సాగులో ఉన్నారో వారికి విచారణ చేసి న్యాయం చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారన్నారు. పేదలకు భూమి మీద దక్కే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. సాగుదారుల ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. విచారించి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కరీము, మల్లికార్జున, వీరప్ప, చిదంబరమ్మ, లక్ష్మీదేవి, అలివేలమ్మ, చిన్న రామక్క తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన

# "బాలికల భద్రత సామాజిక బాధ్యత"



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం పాల్లూరు గ్రామంలో స్థానిక జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలికల భద్రత సామాజిక బాధ్యత" అనే కార్యక్రమం ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ విచ్చేశారు. వనజ అక్కమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని మండలముగా కంబదూరు మండలాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుపుతూ అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని మీకు ఎలాంటి సమస్య ఎదురైనా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి తెలపవచ్చును అని తెలుపుతూ తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి మరియు లైంగిక నేరాలనుండి బాలలకు రక్షణ చట్టం, 2012 కుడా వర్తిస్తుందని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేసినారు. ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థ ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముఖ్యంగా 1.జీవించే హక్కు 2.అభివృద్ధి చెందే హక్కు 3.రక్షణ పొందే హక్కు 4.పాల్గొనే హక్కు లకు భంగం వాటిల్ల కుండా ముందస్తు చర్యగా కార్యక్రమాలు చేస్తున్నదని తెలుపుతూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని అలాగే అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లక్ష్మి దేవి, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, మహిళా పోలీసు ఇందిరా యాదవ్, అంగన్వాడి కార్యకర్తలు రజని, కళావతి, మానసవీణ, సిద్దమ్మ, హనుమక్క, నిర్మల, లావణ్య మరియు చిన్నారులు పాల్గొన్నారు.



### ఉపాధి హామీ పనుల అక్రమాలపై

# సమగ్ర విచారణ జరిపించాలి

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వద్ద సిపిఎం ఆందోళన**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గత ఏడాది జరిగిన ఉపాధి హామీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు సామాజిక తనిఖీ బృందం ప్రజావేధిక దృష్టికి తీసుకురాగ, అధికారులు నామమాత్రంగా రికవరీ చేసి చేతులు దులుపుకోవడం సరికాదని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన భారీ అవినీతి అక్రమాల పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఎం ఆందోళన కార్యక్రమం చేపట్టింది. సంబంధిత వినతి పత్రాన్ని ఎంపీడీఓరవి ప్రసాద్ కు ఉప తహసిల్దార్ బోగన్నగౌడ్ కు అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గత 2023 ఏప్రెల్ 1 నుంచి 2024 మార్చి 31 గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో రూ.78లక్షల అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం ప్రజావేదిక దృష్టికి తెచ్చిందని తెలిపారు. అయితే డ్వామా పీడీ సలీం భాష, విజిలెన్స్ అధికారి రమణారెడ్డి తూతూ మంత్రంగా విచారణ జరిపి కేవలం రూ.9లక్షల రీకవరీకి ఆదేశించడం సరికాదన్నారు. ఫారంపాండ్ పనులో భారీ అక్రమాలు జరిగాయని మండిపడ్డారు. పనులు జరగకుండానే జరిగినట్లు రికార్డులు, ఎం బుక్కులు సృష్టించి నిధులు కాజేసారని గుర్తు చేశారు. కూలీ పనులకు వెళ్ళకుండానే వెళ్ళినట్లు రూ.లక్షల్లో ప్రభుత్వ ధనాన్ని లూటీ చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన భారీ అవినీతి అక్రమాల పై విజిలెన్స్ అధికారుల చేత సమగ్ర విచారణ జరిపించి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని, పక్కదారి పట్టిన ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జ్ఞానమూర్తి, శీనప్ప, సిద్ధప్ప, వెంకటేశులు, రవికుమార్, మురళీ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో వాల్మీకి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పూలతో అలంకరించిన ట్రాక్టర్ వాహనంలో చిత్రపటం నుంచి, వాల్మీకి యువత, సోదరులు శ్రీయర్రి తాత దేవాలయం నుంచి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు ఈ ఊరేగింపులో యువకులు పాటలకు నృత్యం చేసుకుంటూ మేల తాళాలతో ఊరేగింపు లో పాల్గొన్నారు. అనంతరం వాల్మీకి సోదరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని అధికార పూర్వకంగా రాష్ట్రస్థాయిలో జరపాలని నిర్ణయించడం శుభ పరిణామం అన్నారు. భారతీయ సంస్కృతికి, జీవన విధానానికి మూలమైనటువంటిది రామాయణం అనీ, అలాంటి రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి పుట్టినరోజు ఈరోజు జరుపుకుంటున్నామని, వాల్మీకి జయంతిని చారిత్రాత్మక సంఘటనగా కాకుండా, ఆయన మనకు అందించినటువంటి విలువలను, బోధనలను, జ్ఞానాన్ని మనం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, రామాయణ ఇతి హాసాన్ని వాల్మీకి మహర్షి 23 వేల శ్లోకాలతో, ఏడు ఖండాలతో రచించారన్నారు, నేటికీ ఆ కావ్యము దిక్సూచిగా పనిచేస్తుందన్నారు, రామాయణంలో వాల్మీకి మహర్షి రచించిన పాత్రలన్నీ మానవ జీవితాలకు దగ్గరగా ఉంటూ ఆదర్శవంతంగా జీవించేందుకు మార్గం చూపుతోందన్నారు. అటువంటి మహనీయుని సంతతికి చెందిన వారే వాల్మీకులన్నారు. వచ్చిన వాల్మీకి సోదరులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పెద్దలు, సోదరులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లెల్లో దండోరా జెండా ఎగరాలి..

## – ఎంఈఎఫ్ జాతీయ నేత బండారు శంకర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మాదిగల హక్కులు సాధన, ఆత్మగౌరవం నిలవాలంటే మాదిగ పల్లెల్లో దండరో జెండా ఎగరాలని ఎంఈఎఫ్ జాతీయ నేత బండారు శంకర్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి బుక్కరాయ సముద్రం మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దండోరా జెండాను గ్రామ మాదిగలు ఏర్పాటు చేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ హాజరై జెండా ఆవిష్కరించారు. తర్వాత కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి మాదిగ పల్లెలో దండోరా జెండా ఎగరవేయాలన్నారు. దండోరా జెండాతోనే మాదిగలకు ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. మాదిగల ఐక్యతను చాటడానికి, హక్కులు సాధించడం ద్వారా అభివృద్ధిలో ముందుకు వెళ్ళడానికి ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ గత ముప్పై ఏళ్లుగా పరితపిస్తున్నారని, ఇందుకు మాదిగలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. నవంబర్ 5న అనంతపురములో నిర్వహించే మాదిగల ఆత్మీయ సదస్సుకు హాజరుకానున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకే వసంత కుమార్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప,నాగభూషణ, ఎంఈఎఫ్ నాయకులు హనుమంత రావు, కిష్టప్ప, మీసాల నాగభూషణ, ˇ శింగనమల ఓబులేసు పాల్గొన్నారు. అనంతరం ఎమార్పీఎస్ గ్రామ కమిటి అధ్యక్షులుగా రామును ఎన్నుకున్నారు.

# యువత నైపుణ్యాన్ని పెంపొందించుకుంటేనే మెరుగైన ఉద్యోగ అవకాశాలు

## – సంభవ్ ఫౌండేషన్ మెగా జాబ్‌మేళాలో 85 మంది ఉద్యోగాలకు ఎంపిక

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సంభవ్ ఫౌండేషన్ అనంతపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ రంగ సంస్థలు,మల్టి నేషనల్ కంపెనీల సహకారంతో సోమవారం నగరంలోని ప్రభుత్వ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జాతీయ యువజన అవార్డు గ్రహీత, కేంద్ర ప్రభుత్వం మై గవర్నమెంట్- అంబాసిడర్ బిసాతి భరత్, సైకియాట్రిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్. గరుగు బాలాజీ, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశాంక మౌళి, హెచ్ఆర్ బిసాటి జీవన్ కుమార్, సంభవ్ ఫౌండేషన్ ఇంచార్జ్ నాగమణి, సంభవ్ ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కొర్ర రెడ్యా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసాతి భరత్ మాట్లాడుతూ మార్కెట్‌లో మెరుగైన ఉద్యోగాలు సంపాదించేందుకు యువత అప్-స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, ప్రొఫెషనల్ స్కిల్స్ అప్‌డేట్, నైపుణ్యత లక్షణాలపై దృష్టి



పెట్టాలన్నారు. గ్రామీణ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ మెగా జాబ్ మేళా నిర్వహించిన సంభవ్ ఫౌండేషన్‌ను ఆయన అభినందించారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 120 మంది యువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు. ఈ మేళాలో ప్రముఖ కంపెనీలతో ఉద్యోగాలకు 85 మంది యువకులకు రూ.02 లక్షల నుండి రూ. 3.5 లక్షల ప్యాకేజీతో ఆఫర్ లెటర్లు ఇచ్చాయి. ఎంపికైన యువతకు డేటా ఎంట్రీ ఆపరేటర్, డేటా అనలిటిక్స్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, ఆటో సర్వీస్ టెక్నీషియన్‌లలో స్థానం కల్పిస్తారని సంభవ్ పౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

## వ్యక్తిపై దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో బెల్లం ప్రపంచం షాపు నిర్వాహకుడి పై జిమ్ ట్రైనర్ దాడి చేసి గాయపరిచిన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సురేష్ అనే బెల్లం ప్రపంచం యజమానికి తీవ్ర గాయాలయ్యాయి. తన షాపు ముందు వాహనాన్ని నిలపవద్దని తెలిపినందుకు అతనిపై దాడి చేసినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్ర గాయాల పాలన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీవారి కోనేరు అభివృద్ధి చేయాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి సంబంధించిన బృగుతీర్థం (కోనేరు) భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని జనసేన నాయకులు కుటాల లక్ష్మణ్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కోనేరు అభివృద్ధి పేరుతో నాశనం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం కోనేరు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

### – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర ,మేజర్ న్యూస్: అమరవీరులైన పోలీసుల త్యాగాలను మరువలేమని ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల స్థానిక పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని వారు పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, పోలీసులు త్యాగాలను మరువలేమని వారు దేశానికి చేసిన సేవలు మర్చిపోలేనివని ఆయన తెలిపారు. అదేవిధంగా రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణం నిలిపిన వారవుతారని, రక్తదానం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. అనంతరం రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న 15 మంది పోలీస్ సిబ్బందిని, 80 మంది రక్తదానం చేసిన యువతను ఆయన అభినందించారు. పోలీసుల ఆధ్వర్యంలో ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ లు రామారావు, రాజు కుమార్, గుడిబండ ఎస్ఐ ముని ప్రతాప్ , పోలీస్ సిబ్బంది,డాక్టర్ అనిల్ ,చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.




## పండుగలా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోవాలి

### – ఆటోడ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.మల్లికార్జున

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈనెల 31న అన్ని ఆటోస్టాండ్లల్లోనూ ఆటోడ్రైవర్లు పండుగ వాతావరణంలో నిర్వహించాలని అనంతపురము జిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.మల్లికార్జున పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం ఆఫీసు బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం 1920లో అవిర్భావించిన ఏఐటీయూసీ నేటి వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు డ్రైవర్లు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రవాణా రంగం పైన విధించిన 894 గేజిట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, ట్రెజరర్ సురేష్ బాబు దుర్గాప్రసాద్ ,రమేష్ ,గోవిందు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించాలి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూళల్లో చదువుతున్న విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించాలని సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్రప్రసాద్ సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో దాదాపు పది మోడల్ స్కూళ్లు ఉన్నాయని, ఇందులో ప్రతి ఏడాది వేలమంది విద్యార్థులు ఆరవ తరగతికి అడ్మిషన్ పొందుతూ చదవుతున్నారని, ముఖ్యంగా ఆడపిల్లలు ఈ మోడల్ స్కూల్ లో చేరాలని ఆసక్తిగా ఉన్న కేవలం వంద మంది విద్యార్థులకు మాత్రమే హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నారన్నారు.మిగిలిన విద్యార్థులకు హాస్టల్ సదుపాయం లేనందువల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి మోడల్ స్కూళ్లల్లో విద్యార్థులందరికి హాస్టల్ సదుపాయం కల్పించాలని, ప్రహారిగోడలు నిర్మించాలని ఆయన కోరారు.

## ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షునిగా గుర్రం జయచంద్ర



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎంఈఎఫ్) శింగనమల నియోజకవర్గ అధ్యక్షునిగా గుర్రం జయచంద్రను రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు సూచన మేరకు ఎన్నుకున్నట్లు జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ సోమవారం తెలియజేశారు. పుట్లూరు మండలం అరకట వేముల గ్రామానికి చెందిన జయచంద్ర పుట్లూరు మండలంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటాల్లో తరచూ పాల్గొంటున్నారని, అతన్ని ఆసక్తిని గుర్తించి నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించినట్లు బండారు శంకర్ తెలిపారు. గుర్రం జయచంద్ర స్పందిస్తూ తనపై పెట్టిన బాధ్యతకు అనుగుణంగా కష్టపడి పని చేస్తానని, మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 5 న అనంతపురంలో జరుగు మాదిగల ఆత్మీయ సదస్సుకు మాదిగ ఉద్యోగులతోపాటు, కార్యకర్తలను కూడా తరలిస్తామని జయచంద్ర తెలిపారు.

## శిక్షణకు హాజరు కావాలి : ఎంపీడీవో

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని పం చాయతీ కార్యద ర్శులు సచివాలయ సిబ్బంది అందరూ నేడు జరిగే సెన్సెస్ సర్వే పై అవగాహన శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఇన్చార్జ్ ఎంపీడీవో రెడ్డప్ప పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టా త్మకంగా చేపట్టిన స్కిల్స్ సెన్సెస్ సర్వే సంబంధించిన వాటిపై అవగాహన, శిక్షణ కార్యక్రమము నిర్వ హించడం జరుగుతుందని, పంచాయతీ కార్యదర్శులు, సచి వాలయ సిబ్బంది పాల్గొనాలని హాజరు కాని వారిపై క్రీకాపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్చార్జ్ ఎంపీడీవో పూల రెడ్డప్ప తెలిపారు.

## జిల్లాలో పోలీసులు గత వారం రోజుల్లో చేపట్టిన కార్యక్రమాలు, దాడులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు..

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 3,777 చలానాలు జారీ చేశారు. రూ. 8,90,190/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 466 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 210 కేసులు నమోదు చేశారు. మట్కా, పేకాటలపై ఉక్కుపాదం మోపారు. మట్కాకు సంబంధించిన 31 మందిని అరెస్టు చేశారు. పేకాటకు సంబంధించి 35 కేసులు నమోదు చేసి 87 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 2,33,340/- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 1230 మందిని తనిఖీలు చేసి 80 మందిని పోలీసు స్టేషన్లకు తరలించారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టి 3,637 వాహనాలను చెక్ చేశారు. గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అదేవిధంగా... జిల్లా వ్యాప్తంగా 1162 ఏటిఎం కేంద్రాలను చెక్ చేసి భద్రతపై సమీక్షించారు.

## సభ్యత్వ నమోదులో అర్బన్ నియోజకవర్గం టాప్‌లో ఉండాలి

- ఎన్నికల తరహాలోనే ఇప్పుడు పని చేద్దాం
- ఓటర్ల సంఖ్యలో మూడోవంతు మందితో సభ్యత్వ నమోదు చేయించాలి
- పార్టీ శ్రేణులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి దిశా నిర్దేశం
- ప్రతి నాయకుడు సభ్యత్వ నమోదును బాధ్యతగా తీసుకొని పనిచేయాలి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : గతంలో ఎప్పుడూ లేని విధంగా పార్టీ శ్రేణులంతా కలిసి 2024 ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం రికార్డ్ స్థాయి మెజార్టీతో తెలుగుదేశం పార్టీని పార్టీని గెలిపించారని.. ఇప్పుడు మరోసారి అదే ఉత్సాహంతో పార్టీ సభ్యత్వ నమోదును బాధ్యతగా తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని నాలు గు పంచాయతీల నాయకులు ఉదయం, నగరంలోని 16 డివిజన్ల నాయకులతో సాయంత్రం సమావేశం నిర్వహించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీల వారిగా, డివిజన్ల వారిగా ఎంత మంది ఓటర్లు ఉన్నారన్న దానిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. మీ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉంటే.. అందులో కనీసం మూడో వంతు మన పార్టీ సభ్యత్వం తీసుకునేలా చొరవ తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 2లక్షల 90వేలకు పైగా ఓట్లు ఉన్నాయని.. ఇందులో మనం లక్ష సభ్యత్వం చేయడం పెద్ద విషయం కాదన్నారు. ఇప్పటికే మనకు వచ్చిన ఓట్ల ఆధారంగా మనం సభ్యత్వ నమోదు చేసినా.. లక్ష్యాన్ని చేరుకుంటా మన్నారు. సభ్యత్వ నమోదులో మనం రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో ఉండాలన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనంత కార్యకర్తల బలం మనకుందని.. అదే సమయంలో యోగ క్షేమాలు చూసే బాధ్యతను జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్నారన్నారు. ఆయన అన్ని విధాలుగా ఆలోచించి.. బీమా కూడా 2లక్షల నుంచి 5లక్షల వరకు పెంచారన్నారు. అలాగే కుటుంబ సభ్యులు అనుకోకుండా మరణిస్తే.. వారి పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత కూడా ఎన్టీఆర్ ట్రస్టు తీసుకుంటుందన్నారు. పార్టీ కోసం ఎంతో మంది పని చేసే వారు ఉన్నారని.. అలాగే పార్టీని ఇష్టపడే వారు ఉన్నారని.. వారందరికీ ఈ విషయాలు అర్థమయ్యే విధంగా చెప్పి.. సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. మన పెట్టుకు న్న లక్ష్యాన్ని మరో 25రోజుల లోపు చేరుకోవాలని నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.



# నగరంలో ఉద్యోగిని అదృశ్యం

- పది రోజుల నుంచి లేని జాడ
- సంఘటనపై అనేక అనుమానాలు
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నగరంలోని వెటర్నరీ శాఖలో అటెండర్ గా పనిచేస్తున్న గుత్తికి చెందిన రామాంజి నమ్మ గత పది రోజుల నుంచి అదృశ్యమైనట్లు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామాంజినమ్మ అనంతపురం నగరంలోని వెటర్నరీ శాఖలో అటెండర్ గా పనిచేస్తుంది. ఆమె అత్యంత ఉత్తమ ఉద్యోగిగా ఎలాంటి గొడవలకు దిగకుండా అత్యంత ఉత్తమ ఉద్యోగిగా పేరు సంపాదించుకుంది. అయితే ఆమె గత పది రోజుల నుంచి కనీసం సమాచారం అందించకుండా అదృశ్యం అయిందని గత కొద్ది రోజుల నుంచి ఆమె అదృశ్యంపై వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల తొమ్మిదవ తేదీన గుత్తి పట్టణానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అనంతపురంకు చేరుకున్న ఆమె ఈనెల 17వ తేదీ వరకు యధావిధిగా తన విధులకు హాజరయ్యింది. అయితే 18వ తేదీ నుంచి ఆమె విధులకు హాజరు కాలేదని ఇటీవల వారి కుటుంబ సభ్యులు విచారణ చేయగా తెలిసినట్లు వారు తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం ఆమె వినియోగించే ఫోన్ పనిచేయడం లేదని తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించారు. అయితే ఆమెకు సంబంధించి ఈ నెల 18 నుంచి విధులకు హాజరు కావడం లేదని వారి కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. దీంతో వారు నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొద్ది రోజుల క్రితం ఆమె అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసు లు కూడా ఈ అంశానికి సంబం ధించి సమగ్ర విచారణ చేపట్టారు. దీంతో ఆమె కూతురు అశ్విని ఆమె అదృశ్యంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె తన మామను వెంటబెట్టుకొని ఆమె ప్రస్తుతం నివసిస్తున్న అనంతపురం నగరంలోని లలితా నగర్ లో ఉన్న ఇంటిని పరిశీలించారు. ఇంటిలో ప్రధానంగా బీరువా బోల్టులను ఛిద్రం చేశారని, ఇంటికి సంబంధించిన సీసీ ఫుటేజ్ తొలగించి, అదేవిధంగా సిసి ఫుటేజ్ కు సంబంధించిన హార్డ్ డిస్క్ ను మాయం చేసినట్లు వారు తెలిపారు. దీంతోపాటుగా ఆమె గత పది రోజుల నుంచి విధులకు హాజరు కాకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆమెను మాయం చేశారని హత్య చేసి ఉంటారని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేయాలని ఆమె కోరుతున్నారు. తీవ్ర కన్నీటి పర్యంతమవుతో తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## హామీలు ఇవ్వడం మాట తప్పడం అన్నది
# చంద్రబాబుకు అలవాటే..

- అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : ఎన్నికల్లో విద్యుత్తు చార్జీలను పెంచం అంటూ ఎన్నికల సభల్లో పదేపదే చెప్పినటువంటి చంద్రబాబు నాయుడు ఎందుకు తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని అనంతపురం నగరం మేయర్ మహమ్మద్ వసీం సలీం ప్రశ్నించారు. సోమవారం అనంతపురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా అప్పుడే ప్రజలపై బాదుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రతిసారి అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు గారు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పట్టించుకోకుండా ఉండడం కొత్తేమీ కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుండగానే కేవలం విద్యుత్తు చార్జీల భారం ద్వారానే 6072.86 కోట్లు ప్రజలపై భారం వేశారన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చకపోగా భారీగా విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను మోసం చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరు అన్నారు. అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడడం చంద్రబాబు నాయుడు గారికి కొత్తేమీ కాదని రాష్ట్రంలోని ప్రజలందరూ ఇది గమనిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను నమ్మ బలికించి ఇప్పటిదాకా ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచి వాటిని అమలు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి ఇప్పటివరకు అమలు చేయకపోగా అవి ప్రజలకు తెలియకుండా ఉంచే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అధికారంలో ఉండి విద్యుత్ ఛార్జీలను పెంచిందే కాకుండా ఆ అపవాదును ప్రతిపక్షంలో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి పార్టీ మీద నిందలు మోపడం తగదన్నారు. ఇప్పటికైనా మించి పోయింది లేదని తక్షణమే పెంచాలని నిర్ణయించిన చార్జీలను ఉపసంహరించు కోవాలని, లేదా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష హోదాలో ఎన్నికల సభల్లో విద్యుత్ ఛార్జీలను పెంచను పెంచను, పెంచను అంటూ నొక్కి వక్కాణించినటువంటి మాటలను వీడియోల రూపంలో ప్రదర్శించారు.

# జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు..



మడకశిర ,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం పార్టీ నాయకులు జోరుగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆముదాల గొంది, ఏ ఆర్ రొప్పం గ్రామాలలో స్థానిక తెదేపా పార్టీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనిట్ ఇంచార్జ్ నాగరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న రాష్ట్ర అభివృద్ధిని చూసి గ్రామ ప్రజలు పార్టీ సభ్యత్వ నమోదు ను రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ నాగరాజు, సర్పంచులు, క్లస్టర్ బూత్ ఇన్చార్జిలు రామచంద్ర, ధనాకరణ , తాలూకా కోహర్డినేటర్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలి : ఎంపీడీవో

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు కాలనీలో పేరుకుపోయిన అపరిశుభ్రత, చెత్తాచెదారాన్ని నిర్దిష్ట ప్రణాళికతో తొలగించాలని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తో కలిసి ఎంపీడీవో రవి ప్రసాద్ సోమవారం అపరిశుభ్రతపై పారిశుద్ధ కార్మికులకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. పట్టణంలో దోమల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కాలువల వెంబడి పేరుకుపోయిన అపరిశుభ్రత, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని ఒక నిర్దిష్ట ప్రణాళికతో తొలగించాలని సూచించారు. ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. స్థానిక పాత బస్టాండ్ ప్రాంతంలో ఎంపీడీవో రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ వంతు బాధ్యతగా భావించాలని దుకాణాదారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి దుకాణదారుడు చెత్తతో



పాటు వ్యర్థాలను బయట వేయకుండా చెత్త బుట్ట ఏర్పాటు చేసుకొని అందులో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ డివిజన్ మలేరియా నియంత్రణ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, పంచాయతీ మేస్త్రీలు లక్ష్మీనారాయణ, లేపాక్షి, గణేష్, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

**హిందూపురం మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల వారోత్సల్లో భాగంగా హిందూపురం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు.పోలీస్ అమరవీరులను స్మరించుకొని పలువురు దాతలు ముందుకొచ్చి రక్తదానం అందించారు. స్థానిక పోలీసులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎంతో దృఢ సంకల్పంతో రక్తదానం చేసిన 41 మందికి దాతలకు డిఎస్పి కె.వి.మహేష్ కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. అదేవిధంగా వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ రక్తదానం అంటే ఆపదలో ఉన్న వారికి తోటి మనిషిగా తన రక్తాన్ని ధారపోసి ప్రాణ బిక్ష పెట్టడం లాంటిదని సిఐ



అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన 41 మంది దాతలకు ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలి

**– వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం గుంతకల్లు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డ్వామా పిడి, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కింద మరింత ఎక్కువ మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ కింద సిసి రోడ్స్ కి సంబంధించి 192 కిలోమీటర్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 18.26 కిలోమీటర్లు పూర్తి చేశారని, సిసి రోడ్స్ నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. బిటి రోడ్లకు సంబంధించి అన్ని మండలాలలోనూ పనులు జరగాలన్నారు. సీసీ డ్రైన్స్ కు సంబంధించి 12 కిలోమీటర్లు మంజూరు కాగా, ఇంకా పనులు జరగలేదని, డ్రైన్స్ నిర్మాణం లక్ష్యం మేరకు చేపట్టాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కింద రైతులకు అవగాహన కల్పించాలని, ఐదు ఎకరాలు ఉన్న రైతుల పొలాల్లో ప్లాంటేషన్ చేపట్టే విధంగా చూడాలన్నారు. ఇప్పటికే వంద శాతం లక్ష్యం పూర్తి చేసుకున్న వారికి అదనపు లక్ష్యం కేటాయించాలన్నారు. లేబర్ బడ్జెట్ కు సంబంధించి వేజ్ సీకర్స్ రిపోర్ట్ చేయడంలో మరింత పురోగతి సాధించాలని, ఈ విషయమై కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సంబంధించి ప్రతివారం 20 కుటుంబాలకు తప్పనిసరిగా ఉపాధి పనులు కల్పించాలని, ఈ విషయమై తక్కువ పురోగతి ఉన్న మండలాలలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏ గ్రామపంచాయతీలో అయిన 0 పురోగతి ఉంటే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫారంపాండ్స్ కు సంబంధించి మంజూరైన వాటిని గ్రౌండింగ్ చేయాలని, మంజూరు కాని వాటికి మంజూరు తీసుకునేలా ఏపిడీలు పనిచేయాలని, లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. రూఫ్ ఆఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కు సంబంధించి ప్రతివారం పురోగతిలోకి తీసుకురావాలని, వారానికి ఒకటి పూర్తి చేయాలన్నారు. కమ్యూనిటీ సోప్ పిట్స్ కు సంబంధించి 284 మంజూరు కాగా, ఇప్పటివరకు 172 గ్రౌండ్ అయ్యాయని, మిగిలిన వాటిని గ్రౌండ్ చేయాలని, ఇందులో జాప్యం చేయరాదని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీం భాష, ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీడి విజయకుమార్, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఎంలు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**– హాజరైన పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు**



**మడకశిర,మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సోమవారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం వద్ద స్థానిక పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐలు రామారావు, రాజ్ కుమార్ లు కలిసి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెనుగొండ డిఎస్పి వై వెంకటేశ్వర్లు హాజరైనారు.అనంతరం రక్తదానం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని స్వయంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ, అమరులైన పోలీసుల త్యాగాలను మరువలేమని, వారు చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి అమరులైన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడాలన్నారు. అనంతరం రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాలను కాపాడిన వారులు అవుతారన్నారు. అన్ని దానాలలో కన్నా రక్తదానం మేలైనదని అది ప్రాణదానంతో సమానమని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.అనంతరం రక్తదానం చేసిన వారందరిని ఆయన అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు జిల్లాలో పెద్ద ఎత్తున చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజ్ కుమార్, అర్బన్ సీఐ ఎం రామారావు, పోలీస్ సిబ్బంది, పలువురు కళాశాల విద్యార్థులు, ఫోర్ వీలర్ అసోసియేషన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్, ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తెదేపా నాయకుడు మృతి

**– నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల**



మడకశిర,మేజర్ న్యూస్: పట్టణంలోని తెదేపా పార్టీ బూత్ ఇంచార్జ్ నంజుండ మృతి బాధాకరమని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తెలిపారు. పట్టణంలోని తేరు వీధిలో నివాసం ఉంటున్న ఆయన గత ఆరు నెలలుగా డయాలసిస్ సమస్యతో బాధప డుతున్నారు. గతంలో అనేక ప్రైవేట్ ఆస్పత్రులను నుండి చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొని సోమవా రం ఉన్నట్టుండి ఆరోగ్యం బాలేకపోవడంతో ఉదయం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆయన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల అక్కడికి చేరుకుని, ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.